ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 13, సెప్టెంబర్ 2025 16 పేజీలు




# కలెక్టర్ గారూ... మీరే కరుణించాలి

హరి హరా.. మూడో రోజూ ముడిపడలేదు

ఫలించని ప్రయత్నాలు

రైతుల్లో నిరాశ, నిస్పృహ

తెరుచుకోని తుమ్మలచెరువు షట్టర్




# మెరుగైన ఫలితాల సాధనపై.. ఫోకస్

2 లో..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై ఎన్నో చర్యలను తీసుకుంటుంది. వినూత్న పథకాలను ప్రవేశ పెడుతూ అమలు చేస్తుంది. విద్యార్థుల సంఖ్య పెంపు సౌకర్యాల కల్పన ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, నూతన బోధనా పద్ధతులు ప్రవేశపెట్టి అమలు చేయటము తదితర కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పాఠశాలల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వము పనిచేస్తుంది. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా అందజేయడంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని కూడా అమలు చేస్తున్నారు. ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాం అందిస్తున్నారు. ఉపాధ్యాయులకు ప్రతినెల 1వ తేదీన వేతనాలను ఖాతాల్లో జమ చేస్తున్నారు. మరెన్నో పథకాలను ప్రవేశ పెడుతూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలోనే పాఠశాలల నిర్వహణకు ప్రతి సంవత్సరం ప్రభుత్వము నిధులు మంజూరు చేస్తుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఈ నిధులు పాఠశాలలకు కేటాయిస్తారు. కానీ ఈ విద్యా సంవత్సరం ఆలస్యమైంది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మూడు మాసాలుగా పాఠశాలల నిర్వహణకు సంబంధించి నిధుల కోసం ఎదురుచూస్తున్నారు.

నిర్వహణకు నిధులు విడుదల

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిధుల కేటాయింపు

మూడు మాసాలుగా ఎదురుచూపులు

కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు

ఎట్టకేలకు ప్రభుత్వము నిధులను మంజూరు చేసింది. ప్రభుత్వ జిల్లా పరిషత్తు పాఠశాలలకు, కేజీబీవీ లకు, ఆదర్శ, గిరిజన సంక్షేమ పాఠశాలలకు కంపోజిట్ స్కూల్ గ్రాంట్ ను మంజూరు చేశారు. ఈ విద్యా సంవత్సరానికి చెల్లించాల్సిన నిధుల్లో 50 శాతం రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారులు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులను ఎస్ఎంసి, అమ్మ ఆదర్శ పాఠశాలల ఖాతాల్లో జమ చేస్తారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలలకు నిర్వహణ నిమిత్తం నిధులను కేటాయించారు. ఒకటి నుంచి 30 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు రూ. 10 వేలు, 13 నుండి 100 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు రూ.25 వేలు, 101 నుండి 250 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు రూ. 50 వేలు, 251 నుంచి వెయ్యిమంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు పాఠశాలలకు రూ. 75 వేలు చొప్పున కేటాయించారు. ఖాతాల్లో జమ చేస్తారు. మూడు మాసాలుగా ఈ నిధులు రాకపోవడంతో ప్రధానోపాధ్యాయులే సొంతంగా ఖర్చు పెట్టుకున్న

2 లో..

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్12, ప్రభాతవార్త త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి శుక్రవారం తనిఖీ



2 లో..



# ఎన్‌సిసి శిక్షణతో దేశభక్తి, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త: ఎన్ సి సి శిక్షణతో దేశభక్తి, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మణుగూరు మిట్ట గూడెం లోని తెలంగాణ గిరిజన గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్ సి సి క్యాంపు ను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంప్‌లో శిక్షణ పొందుతున్న ఎన్‌సిసి క్యాడెట్లతో మాట్లాడుతూ, దేశభక్తి, క్రమశిక్షణ, నిబద్ధత వంటి విలువలను జీవితంలో అలవర్చుకోవడం అత్యంత

## మెరుగైన ఫలితాల సాధనపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

పరిస్థితులు ఉన్నాయి. ఈ నిధులతో ప్రయోగ పరికరాల కొనుగోలు, అంతర్జాల చార్జీలు, చాక్ పీసులు, రిజిస్టర్లు, స్టేషనరీ, మైనర్ మరమ్మతులు, బిల్లుల చెల్లింపు తదితర వాటికి వినియోగిస్తారు. నిధుల కేటాయింపుతో ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల నిర్వహణకు ఈ నిధులు ఎంతగానో తోడ్పడనున్నాయి. ఈ సంవత్సరం ముందస్తుగానే ప్రత్యేక తరగతులకు శ్రీకారం చుట్టారు. గత సంవత్సరం నవంబర్ మాసంలో ప్రారంభించగా ఈ విద్యా సంవత్సరం సెప్టెంబరు ఒకటవ తేదీన ప్రత్యేక తరగతులను ప్రారంభించారు. 9,10, తరగతులకు ఈ ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నారు. రోజు సాయంత్రం 4.20 గంటలకు ప్రత్యేక తరగతి ప్రారంభించి 5.20 గంటలకు ముగిస్తున్నారు. డిసెంబర్ నెలాఖరు వరకు ప్రణాళికను రూపొందించి అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులను కొనసాగిస్తున్నారు. జిల్లా పరిషత్, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ లో ఈ తరగతులను నిర్వహిస్తున్నారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి తెలియని విషయాలను తెలియపరచి పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ విషయంలో ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లు నిరంతరము పర్యవేక్షిస్తున్నారు. ఈ తరగతుల్లో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. విద్యార్థుల్లో పరీక్ష భయాన్ని తొలగించేలా చర్యలు తీసుకుంటున్నారు. స్లిప్ టెస్టులు నిర్వహిస్తూ పరీక్షలు రాసే విధానాన్ని తెలియపరుస్తున్నారు. అవగాహన కల్పిస్తూ సూచనలు చేస్తున్నారు. వార్షిక పరీక్షలకు ఎలా ముందుకు వెళ్లాలో వివరిస్తున్నారు.

పదవ తరగతిలో ఏడు సబ్జెక్టులు ఉన్నాయి. ఒక్కొక్క సబ్జెక్టుకు 12 రోజులు కేటాయించారు. ఏడు సబ్జెక్టులకు 84 రోజుల పని దినాలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కో సబ్జెక్టుకు 12 రోజులు కేటాయించారు. ప్రతిరోజు ఇద్దరు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతుల విధుల్లో ఉంటారు. సబ్జెక్టుల వారీగా ఈ కాంప్లెక్స్ సమావేశాల్లో శిక్షణ ఇస్తున్నారు. విద్యారంగంలో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఒకవైపు ప్రభుత్వం మరోవైపు అధికారులు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

## ఎన్‌సిసి శిక్షణతో దేశభక్తి, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలి

(మొదటి పేజీ తరువాయి..)

అవసరమని పేర్కొన్నారు. ఎన్‌సిసి శిక్షణ ద్వారా క్యాడెట్లు సమాజానికి ఆదర్శప్రాయులుగా ఎదిగి, దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుత కాలంలో విద్యతో పాటు జిజ్ఞాస, విమర్శనాత్మక ఆలోచన, సహకారం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు ప్రతి విద్యార్థిలో పెంపొందితేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలబడగలరని తెలిపారు. ఎన్‌సిసి ద్వారా లభించే అవకాశాలను ప్రతి క్యాడెట్ వినియోగించుకోవాలని , ఈ శిక్షణ ద్వారా సివిల్ సర్వీసులు, రక్షణ రంగం, ఇతర పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి దోహదం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కె. భద్ర, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ రవి బండారుపల్లి, తహశీల్దార్, ఎంపిడిఒ, ఎంపిఓలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. ఫైర్ అలారం పరిశీలించారు. అగ్నిమాపక యంత్రాలు కండీషన్ పర్యవేక్షణ చేయాలన్నారు. మొదటి అంతస్తులో స్లాబ్ ను పరిశీలించి, నీరు నిల్వకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వర్షపు నీరు ఎక్కడ నిల్వ వుండొద్దని, వర్ద నీరు వెంటనే వెళ్లిపోయేలా డ్రైనేజీ వ్యవస్థ ఉండాలన్నారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఎస్. నవీన్ రెడ్డి, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బిఎస్ పి పార్టీ ప్రతినిధి సిహెచ్. నాగేశ్వరరావు,అధికారులు, తదితరులు ఉన్నారు.

# పునరావాస కాలనీలో పనులు నాణ్యతగా చేపట్టాలి

### ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి సెప్టెంబర్ 12 ప్రభాత వార్త:** శివన్న గూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం పునరావాస కాలనీలో పనులు నాణ్యతతో చేపట్టాలని నిర్దేశించిన సమయంలో గా పనులు పూర్తి చేయాలని దేవరకొండ శాసన ¬సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో 11 కోట్ల 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సైడ్ డ్రైన్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల పనులకు అదేవిధంగా హరిజనాపురం గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భాన్ని ఆయన మాట్లాడుతూ... నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీని ఎన్నో ప్రయాసలకోర్చి ఏర్పాటు చేస్తున్నామని, కాలనీలో అన్ని సౌకర్యాలను సకాలంలో కల్పించాలని, ముఖ్యంగా ట్రాన్స్కో అధికారులతో ఇదివరకే 69 లక్షల రూపాయలు డిపాజిట్ చేసినందున పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ పనులకు సంబంధించి అంచనాలను త్వరగా పూర్తిచేసి పనులను ప్రారంభించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న నర్సిరెడ్డి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్య పరిష్కారం కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు .ఈ కాలనీలో నిర్వాసితులకు మెరుగైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వీధి



దీపాల ఏర్పాటుతోపాటు , సంబంధిత గ్రామ పంచాయతీ ద్వారా బిల్లుల చెల్లింపు పై దృష్టి సారించాలని ,సివిల్ పనులు అన్నింటిని నాణ్యతతో నిర్మించాలని, సరైన సమయంలో పనులు పూర్తిచేసి అప్పగించాలన్నారు. సుమారు 257 మంది నిర్వాసితులకు ఈ కాలనీలో ఇప్పటివరకు ప్లాట్లు కేటాయించడం జరిగిందని, తక్కిన 37 మందికి కూడా త్వరలోనే ప్లాట్లు కేటాయిస్తామని, ఇవన్నీ పూర్తి పారదర్శకతతో, లక్కీ డ్రా ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.కాగా శివన్నగూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద ముంపు గ్రామాలలో నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, వెంకపల్లి, వెంకపల్లి తండాలు ఉన్నాయి. సుమారు 289 మంది నిర్వాసితులకు ప్లాట్లతో పాటు, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి ఇవ్వాల్సి ఉంది. ఇందులో భాగంగా చింతపల్లి వద్ద 154 సర్వే నెంబర్ లో సుమారు 28.22 ఎకరాల్లో పునరావా సకాలనీని నిర్మించడం జరుగుతున్నదని ఇందులో భాగంగా ముందుగా 257 మందికి మొదటి విడతన ప్లాట్లు కేటాయించగా, మరో 37 మందికిప్లాట్లు కేటాయించాల్సి ఉందన్నారు . పునరావాస పనులలో భాగంగా విద్యుత్తు ,తాగునీరు, ట్యాంకుల నిర్మాణం, హెల్త్ సెంటర్లు, కమ్యూనిటీ సెంటర్లు, బోర్ వేల్స్ ఏర్పాటు, ఇరిగేషన్ శాఖ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సైడ్ డ్రైన్ల నిర్మాణం, అంతర్గత రహదారులు, అంగన్వాడి కేంద్రం,చౌక ధర దుకాణాల షాపులు, సిసి రోడ్ల నిర్మాణం వంటివి చేపట్టనున్నారు. మొదటి విడతన అంతర్గత రహదారులు, సైడ్ డ్రైన్లు,సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో ముఖాముఖి మాట్లాడి వారికి అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను కనుక్కున్నారు. ఈ సందర్భంగా వారికి చాక్లెట్లను పంపిణీ చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి దేవరకొండ నియోజకవర్గం లో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలం పై చర్చించడమే కాకుండా, దేవరకొండలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ,ఎంపీడీవో సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి హరినాయక్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, కాయితి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లాలో అక్రమ యూరియా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ హెచ్చరిక



**నల్గొండ టౌన్ ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సాగు దృష్ట్యా యూరియా ను సకాలంలో రైతు లందరికీ అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటుందని, ఎవరైనా జిల్లాలో ప్రభుత్వ సబ్సిడీపై సరఫరా చేస్తున్న యూరియా రైతులకు అందకుండా అక్రమ నిల్వ చేసిన, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు కాకుండా అధిక ధరలకు విక్రయించినా, పక్కదారి పట్టించినా, ఎలాంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు.ఇప్పటికే జిల్లాలో సుమారు పది ఫర్టిలైజర్స్ దుకాణాలలో టాస్క్ ఫోర్స్ బృందాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా, రైతులను మోసం చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న పలువురుపై నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, గుర్రంపోడు పోలీస్ స్టేషన్ లో మూడు కేసులు, శాలిగౌరారం పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, మొత్తం ఐదు కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ యొక్క ఫర్టిలైజర్ షాప్ ల లైసెన్స్ రద్దు చేయుట కొరకు కలెక్టర్ కు నివేదిక పంపినట్లు వెల్లడించారు.ఎవరైనా యూరియాను అక్రమ నిల్వలు చేసినట్లు, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిస్తే సమాచారం అందించాలని అలాంటి వారిపై పి.డి ఆక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, ఆగ్రోస్ వ్యవసాయ దుకాణాల ద్వారా యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.ఫర్టిలైజర్స్ యజమానులు ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న యూరియా ధరలను, యూరియా స్టాక్ వివరాలను దుకాణం ఎదుట పట్టికలో ప్రదర్శించాలని తెలిపారు. అలాగే యూరియాను కృత్రిమ కొరత సృష్టించకుండా రైతులకు సహకరిస్తూ ఉండాలని సూచించారు.

## అమరవీరుల స్మారక స్తూపం ఆవిష్కరణ

**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 12**

నకిరేకల్ నియోజకవర్గంలో ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వల్లాల గ్రామంలో నైజాం నవాబు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల స్మారక స్తూపం ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేయుచున్న తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ కి పూల బొకేతో స్వాగతం పలికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు నార్కెట్పల్లి మండల పార్టీ అధ్యక్షుడుబత్తుల ఉషయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు గణేష్, మాజీ ఎంపీటీసీ భద్రయ్య, సాయిరాం, యాదయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ కి స్వాగతం పలికారు.

# నేడే కుక్కల దత్తత కార్యక్రమం

### కార్యక్రమాన్ని ప్రారంభించనున్న రాష్ట్ర రోడ్లు, భవనాలు !! సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### కుక్కల దత్తత, వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ ఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ప్రతినిధి సెప్టెంబర్ 12, ప్రభాత వార్త:** కుక్కల దత్తత తో పాటు, వ్యాక్సినేషన్ చేసేందుకు ఉద్దేశించి నల్గొండ జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున చేపట్టనున్న కుక్కల దత్తత, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, పశుసంవర్ధక, మున్సిపల్, అధికారులతో కలిసి కుక్కల వ్యాక్సినేషన్, దత్తతకై ఏర్పాటు చేస్తున్న రాంనగర్ పార్కులో ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కుక్కల దత్తత కార్యక్రమంలో భాగంగా 13 న ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, ముఖ్య అతిథులకు పోలీస్ డాగ్స్ ద్వారానే సెల్యూట్ తో పాటు, బొకేల అందజేత ఉంటుందని, అనంతరం కుక్కలకు ఇచ్చే వ్యాక్సినేషన్ ని ముఖ్య అతిథి పరిశీలిస్తారని, దత్తత ఇచ్చే కుక్కల పరిశీలన, బెలూన్లు ఎగరవేయడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, ఈ సందర్భంగా నిర్వహించే పోలీస్ డాగ్ విన్యాసాలను తిలకిస్తారని తెలిపారు. కుక్కల దత్తత అనంతరం ముఖ్య అతిథుల ప్రసంగం అనంతరం కార్యక్రమం ముగింపు ఉంటాయని, నల్గొండ జిల్లాలోని జంతు ప్రేమికులు ప్రత్యేకించి కుక్కలు దత్తత తీసుకోదల్చు కున్నవారు రాంనగర్ పార్క్ లో ఉదయం 7:30 గంటలకు హాజరుకావాలని ఆమె కోరారు.

# పట్టుబడ్డ అంతరాష్ట్ర గంజాయి ముఠా

**పట్టుబడిన 43 లక్షల విలువ గల గంజాయి**
**ఐదుగురు అరెస్ట్ ,పరారీలో ముగ్గురు, అరెస్ట్ అయిన వారిలో ఎన్ డి ఆర్ ఎఫ్ కానిస్టేబుల్**

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)*

:అక్రమంగా టయోటా ఇన్నోవా కారులో రవాణా చేస్తున్న గంజాయి వాహనాన్ని మండల పరిధిలోని పట్వారి గూడెం గ్రామ శివారులో దమ్మపేట పోలీసులకు పట్టుబడ్డ సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. అక్రమ రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర గంజాయి ముఠాను పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. మీడియా సమావేశంలో పాల్వంచ డి.ఎస్.పి ఆర్ .సతీష్ కుమార్, అశ్వరావుపేట సీఐ పింగిలి నాగరాజు, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాలు. దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్వారి గూడెం గ్రామ శివారులో అశ్వరావుపేట సీఐ పింగిలి నాగరాజు సూచనలు మేరకు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టగా అనుమానాస్పదంగా టయోటా ఇన్నోవా కారు ఏపి 1724 (దొంగ నెంబర్) (అసలు నెంబరు)



టీజీ 10 డి యు 0831 పాల్వంచ వైపు నుండి దమ్మపేట వైపుకు వస్తున్నా వాహనాన్ని ఆపిన ఆపకపోవడంతో కొద్ది దూరం వెంబడించి ఆపి విచారించగా కారులో అక్రమంగా 43 లక్షల విలువ గల 86 కేజీల గంజాయిని చెన్నైకు రవాణా చేస్తున్నారని తెలుసుకొని కారులో ప్రయాణిస్తున్న నిందితులు ఆరుగురిని అరెస్ట్ చేసామని వెల్లడించారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారని ,పట్టుబడిన వారిలో వనగుడు శివకృష్ణ ఎన్ డి ఆర్ ఎఫ్ లో కానిస్టేబుల్ గా చేస్తూ డిప్యూటేషన్ మీద ఎన్డీఆర్ఎఫ్ లో పనిచేస్తున్నట్టు గుర్తించామని ఇతను చెన్నైకి గంజాయి ట్రాన్స్ పోర్టరుగా ఉన్నాడని తెలిపారు. మిగతా నలుగురు తమిళ నాడు కు చెందిన వారిని, మరో ముగ్గురు పరారీ లో ఉన్నారని తమిళనాడు, ఒరిస్సా,



రాజమండ్రికి చెందిన వారిగా వెల్లడించారు.టయోటా ఇన్నోవా కారు ను, గంజాయి తరలించడానికి ఉపయోగించిన 4 సెల్ ఫోన్లు, ఒక ఐడి కార్డును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నాలుగు బస్తాల్లో సరఫరా చేస్తున్న 40 ప్యాకెట్ల గంజాయి స్వాధీన పరుచుకున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డి.ఎస్.పి తెలియజేశారు.గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్న దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ బి.వీర, ఎన్. లక్ష్మయ్య, ఎ.రమేష్, పి. రాజేష్ లను జిల్లా ఎస్పీ, పాల్వంచ డిఎస్పి అభినందించారు.

## నేరాలు-దారుణాలు

### ఈతకు వెళ్లి వైరానదిలో మునిగి వ్యక్తి మృతి

**మృతుడు భవన నిర్మాణ కార్మికుడు కృష్ణగా గుర్తింపు**

*మధిర సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త)*



మధిర పట్టణం శివాలయం ప్రాంతంలో వైరా నదిలో ఈతకు వెళ్లిన వ్యక్తి నదిలో మునిగి మృత్యువాత పడిన సంఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల మేరకు ఎర్రుపాలెం మండలం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన తరలికొండ కృష్ణ (45)మదిర లో నివాసం ఉంటూ భవన నిర్మాణ కార్మికుని గా సెంట్రింగ్ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. రోజు ఈతకు వెళ్లే అలవాటు ఉన్న ఇతను అదే క్రమంలో శుక్రవారం ఉదయం సహచరులతో కలిసి ఈతకు వెళ్ళాడు. వైరా నదిలో దిగి ఈదుతున్న క్రమంలో వరద ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో నది మధ్యలోకి వెళ్లిన ఇతను ఒక్కసారిగా మునిగిపోయినట్లు సమాచారం. ఇతనితోపాటు ఈతకు వెళ్లిన వారు ఇతన్ని రక్షి ంచేందుకు యత్నించి ఒడ్డుకు తీసుకువచ్చి 108 కు సమాచారం అందించినట్లు తెలిసింది. కాగా అప్పటికే కృష్ణ మృతి చెందినట్లు అంబులెన్స్ సిబ్బంది గుర్తించారు. విషయాన్ని తెలుసుకున్న మధిర పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ దోమల రమేష్ తెలిపారు. పోలీసుల హెచ్చరికలను ఖాతరు చేయని వైనం తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో నదులు చెరువులలో ఈతలకు వెళ్లరాదని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వీరి హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఈత కోసం చేపల వేట కోసం అంటూ వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. గడిచిన 10 రోజుల వ్యవధిలో ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతుండడం ఆవేదనకు గురిచేస్తున్నది.

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై ఉద్యమాలకు సిద్ధంగా ఉండండి

*తల్లాడ, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)*

రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయపరంగా రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను ప్రభుత్వం విడుదల చేయాలని జిల్లా రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం. సుబ్బయ్య, కళ్ళాణపు కృష్ణయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం తల్లాడలో మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కుంచం రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల జేపీసీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో తమ న్యాయపరమైన సమస్యల సాధనకు ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఆందోళనకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దగ్గుల రఘుపతిరెడ్డి,



ఆవుల నర్సయ్య, కృష్ణారావు, జయశంకర్, మల్లీడు కోటేశ్వరరావు, మేకల అనసూయ, పఠాన్ మదార్ ఖాన్, బి. తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

**మండల అధ్యక్షుడిగా రామకృష్ణారావు ఎంపిక....**

తల్లాడ మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా కుంచం రామకృష్ణారావు, ప్రధాన కార్యదర్శిగా మండెపూడి లక్ష్మయ్య, కోశాధికారిగా బీరెడ్డి తిరుపతిరెడ్డి, మల్లీడి కోటేశ్వరరావు, ఇందోజు బ్రహ్మయ్య, మేకల అనసూర్య, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పఠాన్ మదార్ ఖాన్, సుతారి లలిత, జిల్లా కౌన్సిలర్‌గా దిరిశాల వెంకట్రామయ్య ఎన్నిక కాగా, నూతన కమిటీ సభ్యులను సన్మానించారు.

### తల్లాడలో కార్యశాల సేవ పక్వాడ



*తల్లాడ, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)*

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆదేశాల మేరకు తల్లాడ మండల అధ్యక్షులు శుక్రవారం మండల కార్యశాల నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడి జన్మదినం పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవ పక్వాడ అను నినాదంతో సేవే లక్ష్యంగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చల్లా నాగులు, జిల్లా కౌన్సిల్ నెంబర్ గాదె కృష్ణారావు, ప్రధాన కార్యదర్శులు రాయల రమేష్, పెరిక కిరణ్, కన్వీనర్ చల్లా నరేష్, ఉపాధ్యక్షులు గొల్లమందల నరేష్, మండల కోశాధికారి ఉద్దనపూడి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి తమ్మిశెట్టి కృష్ణ, కిసాన్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు తల్లాడలో విద్యుత్ సరఫరా నిలిపివేత

*తల్లాడ, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)*

శనివారం తల్లాడ టౌన్ ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్ కో ఎఈ రాయల ప్రసాద్ తెలిపారు. ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తల్లాడ, నారాయణపురం, మల్లారం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు.

### జానయ్య సేవలు మారువలేనివి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):*



గొర్రెల, ఎ<br>పెంపకందారుల నాయకుడు సేవలు మరువలేనివని గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్ వెల్లడించారు. అనాసాగరం గ్రామానికి చెందిన గొర్రెల పెంపక దారుల సంఘం మాజీ అధ్యక్షుడు నోముల జానయ్య మృతి చెందారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే శుక్రవారం గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్ మృతుడు జానయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో మల్లెబోయిన ఉపేందర్, యడ్ల తిరుపతి రావు, మల్లెబోయిన శ్రీనివాస్ రావు, యాదవ్ సంఘం మండల కార్యదర్శి కనకబండి రమేష్, మన్నెం కృష్ణ, బాలిన కృష్ణంరాజు తదితరులు ఉన్నారు

### ఉత్తమ ఉపాధ్యాయుడు చలపతిరావు కు ఘన సన్మానం

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):*

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావుకు శుక్రవారం మండల విద్యావ నరుల కేంద్రం నందు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మోమెంట్ ను అందించి.. ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీత బి.చలపతిరావు మాట్లాడుతూ మండలంలో విద్య ను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని సూచించారు. అందరి సహకారం వలననే తను అవార్డును సాధించినట్లు చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలు కూడా నిబంధనలు పాటించి విద్యను మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం కమిటీ ప్రతినిధులు వాకదాని నాగేశ్వరరావు, కనపర్తి నాగేశ్వరరావు, మరియ ప్రసాద్, చిన్నబాబు, మరియు మాధవరావు పాల్గొన్నారు.

### సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి లో ఏర్పాటు చేయనున్న సెంట్రల్ లైటింగ్ పనులను శరవేగంగా పూర్తి చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. శుక్రవారం పీఎస్ఆర్ సెంటర్ నందు జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించారు. నేలకొండపల్లి నుంచి తిరుమలాపురం వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ పనులు త్వరగా పూర్తి చేసి ప్రారంభంకు సిద్ధం చేయాలని చెప్పారు. త్వరలోనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. మండల ప్రజలకు నూతనంగా కొత్త వెలుగులతో పట్టణం ఉండేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, మండల కాంగ్రెస్ నాయకులు కడియాల నరేష్, కైలాసపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### తల్లాడలో సీతారాం ఏచూరి వర్ధంతి

*తల్లాడ, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త)*

సిపిఎం జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాల యంలో ఆయన చిత్రప టానికి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామ లింగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీతారాం ఏచూరి పార్టీకి చేసిన సేవలను



కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు మోహన్‌రావు, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, పేరసాని రాజేశ్వరరావు, కొమ్మినేని కృష్ణయ్య, షేక్ బాజి, చల్లా నాగేశ్వరరావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# హస్తాల వీరన్నకు మొక్కులు చెల్లింపు...

- హస్తాల వీరన్న ఆశీస్సులతో ఎమ్మెల్యేను అయ్యాను...
- వీరన్న అనుగ్రహంతో సీఎం పర్యటన విజయవంతం..
- ఎమ్మెల్యే జారే

చంద్రుగొండ ప్రభాతవార్త :





మానవ ప్రయత్నం ఎంత చేసిన దేవుడు ఆశీర్వాదం లేకుంటే మనుషుల ప్రయాసం అంతా వ్యర్థమే అనే దానికి నిలువెత్తున నిదర్శనం హస్తాల వీరన్న ఆశీస్సులే... అని ముమ్మాటికి చెప్పుకోవాల్సిందే... మండలంలో సీఎం పర్యటన రెండుసార్లు వాయిదా పడటంతో మూడోసారి అయిన సీఎం పర్యటన విజయవంతం అవ్వాలని హస్తాల వీరన్న సన్నిధిలో అధికారులందరికీ భోజనాలు పెట్టిస్తా అంటూ బెండలపాడు యువ నాయకుల తో పాటు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మొక్కడంతో ఈనెల మూడున మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం కావడంతో అదే హస్తాల వీరన్న కు మొక్కులు చెల్లించుకున్న అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామ శివారు అడవిలో వేచి ఉన్న హస్తాల వీరన్న సన్నిధి లో శుక్రవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వేట పోతులతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ మాటల్లో గత రెండు సంవత్సరాల క్రితం అంటే ఎన్నికల ముందు ఎమ్మెల్యే అభ్యర్థి పోటీలో కాంగ్రెస్ పార్టీలో ఎందరో ఉన్న క్రమంలో మండలంలో మొదటి సారి పర్యటనలో భాగంగా ఆ పార్టీ ముఖ్య నాయకులు తో పాటు మీడియా మిత్రుల సమక్షంలో అదే హస్తాల వీరన్న సాక్షిగా మొక్కిన నాకు బి ఫామ్ ఇచ్చి నన్ను అశ్వరావుపేట నియోజకవర్గం ప్రజలు గెలిపించాలని కోరడం ఆ



హస్తాల వీరన్న ఆశీస్సులతో అన్నట్లుగానే కాంగ్రెస్ పార్టీ నుండి బీఫామ్ ఇవ్వడం ఎమ్మెల్యేగా గెలవడం జరిగింది. దీంతో గత 18 నెలల కాలంలో నియోజకవర్గంలోనే అత్యంత అభివృద్ధి చేసిన దానిలో భాగంగా చంద్రుగొండ మండలాన్ని మొదటి స్థానంలో ఎమ్మెల్యే నిలిపారు. అందుకు ఉదాహరణ నియోజకవర్గం లోని పైలెట్ ప్రాజెక్టు కింద చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామాన్ని ఎంపిక చేసి 312 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమే కాకుండా రాష్ట్రంలోనే బెండలపాడు అత్యంత తక్కువ కాలంలో దాదాపు 80 శాతం ఇండ్లన్నీ పూర్తి చేయగ 27 ఇండ్లు రంగులతో సహా పూర్తి కావడంతో రాష్ట్రంలోనే బెండలపాడు మొదటి స్థానంలో నిలిచింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మరియు ప్రారంభ మహోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ముఖ్యఅతిథిగా వచ్చే క్రమంలో మొదటగా గత నెల 21వ తారీఖున మండలంలో సీఎం పర్యటన ఖరారు కావడం అనివార్య కారణాల వలన వాయిదా పడటంతో మరో మారు అదే నెల 30న మరోసారి సీఎం పర్యటన ఖరారు కావడం మళ్ళీ అది వాయిదా పడడం తో అటు మండల ప్రజలు ఇటు ఎమ్మెల్యే నిరుత్సాహ తో మూడోసారి అయినా హస్తాల వీరన్న అనుగ్రహంతో సీఎం పర్యటన విజయవంతం కావాలని ఆ పార్టీ నాయకులతో ఎమ్మెల్యే మొక్కుకోవడం మూడోసారి ఈనెల మూడున సీఎం పర్యటన విజయవంతం కావడంతో శుక్రవారం హస్తాల వీరన్న కు మొక్కులు చెల్లించుకున్నారు. సీఎం పర్యటన విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులకు వీరన్న సన్నిధిలో భోజనాలు ఏర్పాటు చేసి అందరికీ పార్టీ తరఫున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. అందుకే మన పెద్దలు అంటూ ఉంటారు శివుడు ఆజ్ఞ లేకుండా చీమ అయిన చావదు అంటారు.... దేవుడి ఆజ్ఞ లేకుండా ఏమి జరగదు అనేదానికి సీఎం పర్యటనే ఉదాహరణ....

# పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్ళకు ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి
- తేమ శాతం ప్రకారం పత్తి పంటకు మద్దతు ధర చెల్లింపు
- సిసిఐచే పత్తి కొనుగోళ్లపై అధికారులతో

సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :



పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధరపై కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో 202526 పత్తి సీజన్ లో సిసిఐ చే పత్తి కొనుగోలుపై అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పత్తి రైతులకు పత్తి అమ్మకం లో ఇబ్బందులు లేకుండా, మద్దతు ధర కు కొనుగోలు చేయాలన్నారు. ఖమ్మం జిల్లాలో 202526 సీజన్ లో 2 లక్షల 25 వేల 613 ఎకరాల్లో పత్తి పంట వేశారన్నారు. ఇందులో 27 లక్షల 7 వేల 356 క్వింటాళ్ల పత్తి దిగుబడి అంచనా ఉందన్నారు. 5 సిసిఐ కేంద్రాలు, 9 జిన్నింగ్ మిల్లుల వద్ద కొనుగోలు కు ప్రతిపాదించినట్లు తెలిపారు. నిబంధనల మేరకు పత్తి కొనుగోళ్లు చేయాలన్నారు. రైతులు కనీస మద్దతు ధర పొందడానికి ఆధార్ తప్పనిసరి అని అదనపు కలెక్టర్ అన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో రైతులు నమోదవ్వాలన్నారు. మద్దతు ధర, తేమ శాతం, కొనుగోళ్లపై విస్తృత ప్రచారం చేయాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించి, చైతన్యపరచాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, సజావుగా పత్తి కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఆర్టీఓ వెంకట రమణ, సిసిఐ జిల్లా ఇంచార్జ్ అవినాష్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి, విద్యుత్ శాఖ డిఇ రామారావు, మార్కెట్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి...

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:



జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు శిధిలావస్థకు వచ్చిన భవనాలను పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులు నూతన భవనాల ఏర్పాటుకు కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ కోరారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సూపరిండెంట్ శ్రీధర్‌కు సమస్యలుతో కూడిన వినతిపత్రం అందచేశారు. అజిత్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు అరకొర వసతులతో నడుస్తున్నాయని కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రభుత్వాలు ప్రగడ్బాలు పలుకుతూనప్పటికీ వానకు వలవల ఎండకు విలవిలాడుతున్న చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యారంగనీ, భవనాలను, పాఠశాల వాతావరణాన్ని పట్టించుకోకుండా విద్యకు మెరుగయ్యే ఏ వసతుల్ని అందించే దాంట్లో కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ చూపటం లేదని అజిత్ అన్నారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఒక నిర్దిష్టమైన నివేదికను అందించాలని ఎంఈఓలు, డిఈఓ ప్రభుత్వ విద్యారంగాని బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్, జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, ఇనపల్లి పవన్ సాయి, వినయ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్ నాజిర్ తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ ఆధ్వర్యంలో డైలీ వేజ్ వర్కర్లకు మద్దతు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



సమస్మలు పరిష్కరం చేయలంటూ డైలీ వేజ్ వర్కర్లు చేపట్టాని నిరవధిక సమ్మెకు దుమ్ముగూడెం జేఏసీ నాయకులు సంఘీభావం తెలిపారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామం వద్ద కే.రేగుపల్లి 1 ఆశ్రమ పాఠశాల ముందు తెలంగాణ గిరిజన ఆశ్రమ స్కూల్స్ అండ్ హాస్టల్స్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు రాజకీయ పార్టీ నాయకులు శుక్రవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 212 జీవో సవరించి, 2014 సంవత్సరం నాటికి 5 సంవత్సరాలు సర్వీస్ ఉన్న వర్కర్లను పర్మినెంట్ చేయాలని వారు అడుగుతున్న నాయమైన సమస్యలను పరిష్కరించాలని, వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య, కొమరం చంటి, బీఆర్ఎస్ పార్టీ మండల కో కన్వీనర్ ఎండి.జానీ పాషా, నోముల రామిరెడ్డి, సీపీఐ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

# పర్ణశాలను సందర్శించిన అడిషనల్ ఎస్పీ నరేంద్ర

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పి నరేంద్ర కుటుంబ సమేతంగా శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం పక్కనే ఉన్న పంచావటి కుటిరం, సీతమ్మ నరా చీరాల ప్రదేశం తదితర ప్రాంతాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య, పలువురు పోలీస్ సిబ్బంది, దేవాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులకు సహాకరించవద్దు

- దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య మండలంలోని దంతెనం గ్రామంలో ఉన్న మత్స్యకారులతో శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఐ వారితో మాట్లాడుతూ.. గోదావరి మీదుగా ప్రయాణం చేయుటకు అసాఘింక శక్తులకు సహాకరించవద్దని, అనుమానిత వ్యక్తులుగాని, అసాంఘిక కార్యక్రమలు చేపట్టిన వ్యక్తుల సమాచారం దుమ్ముగూడెం పోలీసులకు అందించాలని, ఆయన తెలిపారు. గోదావరి మీదుగా అక్రమ రవాణ సాగుతుందని సమాచారం ఉందని, అక్రమార్కులకు పడవ యాజమానులు సహాయ సహాకారాలు అందించవద్దని ఆయన సూచించారు.

# డెంగ్యూ తో ఫార్మా డి విద్యార్థి మృతి.

*కల్లూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన దుగ్గిరాల దీపిక (22) డెంగ్యూతో శుక్రవారం మృతి చెందింది వరంగల్ నందు ఫార్మా డీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని డెంగ్యూ జ్వరంతో వైద్యం పొందుతూ మృతి చెందినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఫార్మా డీ విద్యార్థి చదువుతూ మృతి చెందడంతో చేతికొచ్చిన విద్యార్థిని మృతి చెందడం పట్ల తల్లిదండ్రులు, బంధువులు రోదనలుంటాయి మిన్నంటాయి. తండ్రి లక్ష్మీనారాయణ తల్లి విజయలక్ష్మి వారికి ముద్దుబిడ్డ కావడంతో కుటుంబీకులు దుఃఖసాగరంలో ఉన్నారు విద్యార్థిని మృతి పట్ల పరిసర గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు ఉద్యోగులు ఆమె మృతి పట్ల కుటుంబాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# కార్పోరేట్లో ప్రారంభమైన డిపార్ట్మెంటల్ క్రీడలు ప్రారంభం

**- ప్రారంభించిన జీఎంలు కేశవరావు, మురళీధర్‌రావులు**

కొత్తగూడెం, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:





కొత్తగూడెం కార్పోరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సర వార్షిక క్రీడలను శుక్రవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ బి.శివ కేశవ రావు అధ్యక్షునిగా, ముఖ్య అతిధిగా జిఎం (పర్సనల్) ఈఈ సెల్ ఏ.జే.మురళీధర రావు హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....సింగరేణి సంస్థ క్రీడాకారుల కోసం సుశిక్షితులైన కోచ్ లతో కోచింగ్ క్యాంప్‌లను నిర్వహిస్తు క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తుందని, ఇందులో మంచి క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఉద్యోగులు తమ తమ పనులను నిర్వహిస్తూనే క్రీడలలో ఆసక్తి చూపడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ క్రీడలలో సీనియర్ క్రీడాకారులతో పాటు యువ ఉద్యోగులు ఎక్కువగా పాల్గొనేలా ప్రోత్సహించి కోల్ ఇండియా స్థాయి పోటీలలో మన సంస్థ మరిన్ని పతకాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఇటీవల సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగుల సంఖ్య కూడా పెరిగిన నేపథ్యం లో యువ ఉధ్యోగులతో పాటు మహిళా ఉద్యోగులు కూడా పాల్గొనేలా చూడాలని తద్వారా మహిళలు వారు కుటుంబ బాధ్యతలతో పాటు క్రీడలను కూడా వారి దైనందిన జీవితం లో ఒక భాగం చేసుకుంటారని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి ఆటగా ఫుట్ బాల్ మ్యాచ్ ను హెడ్డాఫీస్ వర్సెస్ ఎస్ పిసి డిపార్ట్ మెంట్ గ్రూప్ మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎం (పర్సనల్) ఈఈ సెల్ ఏ.జే.మురళీధర రావు, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ బి.శివ కేశవ రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎస్.వేంకటా చారి, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్‌ఎస్.పితాంబర రావు , డివై.పిఎం హనరరీ సెక్రటరీ కే.సునీల్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ కే.ఉదయ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి. పోస నెట్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి.నితిన్ కుమార్, ఫుట్ బాల్ కెప్టెన్ పి.నాగి రెడ్డి, వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉచిత మెడికల్ క్యాంప్

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:





సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా పెనుబల్లి గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు శుక్రవారం చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభధించిన అవగాహన సదస్సు ను కల్పించి మరియు వివిద ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్ రెహనా వారి బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరయిన 130 మందికి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో, పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందిచారు. ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి.ఖలీల్ అహ్మద్, ఫిట్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ ఎం.ఆర్.కే.ప్రసాద్, ఫిట్ సెక్రటరీ ఐఎన్‌టియూసి యూనియన్ గోపు కుమార్, పెనుబల్లి గ్రామ సెక్రెటరీ కే. కార్తీక్ మరియు గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

# హెడ్ ఆఫీస్ ముందు మహాధర్నాను విజయవంతం చేసిన కార్మికులు

**- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్**

**- 50 శాతం బొగ్గు ఉత్పత్తి రెగ్యులర్ కార్మికుల చేత ఉత్పత్తి చేయాలి**

**- తెలంగాణ ట్రాన్స్కో, జెన్కోలు బకాయిలు వెంటనే చెల్లించాలి**

కొత్తగూడెం, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:



సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో శుక్రవారం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు మహాధర్నా ఘనంగా నిర్వహించబడింది. ఈ ధర్నాకు యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు బి. రామ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఎబికెఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్, రాష్ట్ర బిఎంఎస్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రామ్మోహన్, యూనియన్ కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టీఎస్ పవన్ కుమార్, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ మహేష్ ముఖ్య అతిథులుగా హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిఎంఎస్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రామ్మోహన్ మాట్లాడుతూ... రాజకీయ నాయకులు మారినట్లుగా కాకుండా, నిజాయితీగా కార్మికుల సంక్షేమం కోసం పోరాడే నాయకులే కార్మిక రంగంలో కొనసాగాలి. సింగరేణిలో రికగ్నైజ్డ్ యూనియన్ వైఫల్యం కారణంగా బిఎంఎస్ సంఘము కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర బీఎంఎస్ తరఫున సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అదేవిధంగా సిహెచ్ మహేష్ మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినా, కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కి అడగవలసిన పరిస్థితి రావడం ఈ దేశ రాజకీయ వ్యవస్థ వైఫల్యం. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రావలసిన అన్ని వసతులను తక్షణమే కల్పించాలని" డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ... అఖిల భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జూలై 23 నుండి సెప్టెంబర్ 12 వరకు మూడు దశల ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాం. ఈ రోజు సింగరేణి మరియు కోల్ ఇండియా పరిధిలోని అన్ని బొగ్గు గనుల జిఎం కార్యాలయాల ముందు మహాధర్నాలు చేపట్టాం. సింగరేణి హెడ్ ఆఫీస్ ఉద్యోగులకు ఈ ధర్నాలో స్వచ్ఛందంగా పాల్గొన్న కార్మికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అన్నారు. ప్రధాన డిమాండ్లైన బొగ్గు ఉత్పత్తిలో కనీసం 50 శాతం రెగ్యులర్ ఉద్యోగుల ద్వారానే జరగాలని, కాంట్రాక్టీకరణను నియంత్రించాలని, రిటైర్డ్ కార్మికుల స్థానంలో వెంటనే కొత్త నియామకాలు చేపట్టాలని, ఖాళీలను భర్తీ చేయాలని, సింగరేణి సంస్థకు ట్రాన్స్కో జెన్కో రూ.42,739 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. సింగరేణి వాస్తవ లాభాలను ప్రకటించి, 35శాతం లాభాల బోనస్‌ను వెంటనే ఇవ్వాలని, కోల్ ఇండియా మాదిరిగా పేర్క్స్ ఇన్కమ్ టాక్స్ రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలి. ధర్నా అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రికి, డిప్యూటీ ముఖ్యమంత్రికి, కేంద్ర బొగ్గు మంత్రివర్యులు కిషన్ రెడ్డికి, కోల్ సెక్రటరీకి యాజమాన్యం ద్వారా వినతిపత్రాలు సమర్పించారు. అదేవిధంగా సింగరేణి జీఎం (పర్సనల్) మురళీధర్‌కి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో లట్టి జగన్మోహన్, జి వెంకట రెడ్డి, టి. నరేంద్రబాబు, మొగిలిపాక రవి, బి. కిషన్, సైదులు, ఉట్ల గణేష్, నాగప్రసాద్, లీలా కృష్ణ, బి. సుందర్, అశోక్, ఠాగూర్, శ్యాంసుందర్, ధారావత్ నాగేశ్వరరావు, శ్రవణ్, వీర కుమార్, రాజేష్, చంద్రశేఖర్, ఇనపనూరి నాగేశ్వరరావు, దొడ్డి నిర్మల, రాజ్యలక్ష్మీ, రఘు, రాకేష్, సృజన్, అజయ్, కృష్ణ, కళ్యాణి, ప్రవళిక, మానస పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# కొత్తగూడెం ఏరియాలో బాస్కెట్ బాల్ డిపార్ట్మెంటల్ పోటీలు ప్రారంభం

రుద్రంపూర్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలో డబల్యూపిఎస్ అండ్ జిఏ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బాస్కెట్ బాల్ డెపార్ట్మెంటల్ పోటీలు కొత్తగూడెం సిఈఆర్ క్లబ్లో ప్రారంభించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా డివైపిఎం జి.హరీష్ (హానరరీ సెక్రటరీ), ఎఐటియూసి ప్రతినిధి సముద్రాల సుధాకర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ప్రారంభించినారు. డివైపిఎం జి.హరీష్ మాట్లాడుతూ... క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి రీజనల్ లెవెల్, కంపెనీ లెవెల్, కోల్ ఇండియాలో పాల్గొన్ని అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కొత్తగూడెం ఏరియా ప్రతిభ చూపాలని క్రీడలో పాల్గొనుటకు వచ్చిన క్రీడాకారులకు ఈ సందర్భంగా తెలియజేశారు. యూనియన్ ప్రతినిధులు బాస్కెట్ బాల్ క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియూసి ప్రతినిధి సముద్రాల సుధాకర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ భూక్యా.భీముడు, జనరల్ కాప్టెన్ బి. వెంకటేశ్వర్లు, క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో పీఎం సంక్షేమ పథకాలపై అవగాహన

కొత్తగూడెం/సుజాతనగర్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:



సుజాతనగర్ మండలంలోని సర్వారం గ్రామపంచాయతీలోని రామాలయం సెంటర్ నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన జీవనజ్యోతి, జీవన బీమా, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలను ఎస్బిఐ ఆర్‌బీఐ, ఎఫ్ఐ మేనేజర్ భాను పద్మశ్రీ, సింగభూపాలెం బ్రాంచ్ మేనేజర్ బాలగోపాల్ ఆధ్వర్యంలో పథకంపై అవగాహన కల్పిస్తూ వారికి ఇన్సూరెన్స్ ఆన్లైన్ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల మాజీ బిజెపి అధ్యక్షులు భూక్య రాజేష్ నాయక్ పాల్గొని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల కోసం పనిచేస్తూ వారి కుటుంబ సంక్షేమం కోసం, వారి ఆర్థిక పురోగతి కోసం పాటుపడుతుందని మేడిన్ ఇండియా, మెకిన్ ఇండియా ద్వారా డిజిటల్ ఇండియాగా అభివృధి చెందిందని తెలియజేసారు.నేటి సమాజంలో బ్యాంకింగ్ వ్యవస్థ పేద ప్రజలకు సైతం మరింత చేరువందని బ్యాంకింగ్ ఒక్క విశిష్టతలను మరియు సైబర్ నేరాల నుంచి జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారుఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సతీష్, రైతులు, మహిళలు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు అందిన వరం ఉచిత వైద్య శిబిరం

**- అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ సైదులు**

ఆళ్లపల్లి 12 సెప్టెంబర్ ప్రభాతవార్త:



మారుమూల గ్రామాలలో నివసించే ఆదివాసి ప్రజలకు ఈ రోజులలో వైద్యశాలలకు వెళ్లి చికిత్స చేయించుకోవాలంటే వేల రూపాయలు ఖర్చు అవుతున్న నేపథ్యంలో నిరుపేదలను గుర్తించి ఆరోగ్య పరిస్థితి బాగా లేనటువంటి వారికి ఐటిడిఏ పిఓ రాహుల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్థానిక రైతు వేదిక లో మెగాఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ సంఘమిత్ర డాక్టర్ రేవంత్ అన్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన మెగావైద్య శిబిరంలో అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు పాల్గొని వైద్య శిబిరానికి వచ్చినటువంటి అనారోగ్యంతో చికిత్స చేయించుకుంటున్నటువంటి ఆదివాసి గిరిజనలను పట్టణ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి ప్రముఖ వైద్యుల చికిత్సను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు ఈ వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది మండలంలో ఉన్న ప్రతి ఒక్క ఆశ వర్కర్లు పాల్గొని పట్టణ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి వైద్య నిపుణులు డాక్టర్ శేఖర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కనకరాజు జనరల్ సర్జన్ డాక్టర్ సోనికా పీడియాట్రిషన్ డాక్టర్ చరిష్మా డెంటల్ సర్జన్ బబ్లు ఆప్తాల్మిక్ అసిస్టెంట్ ఇలాంటి ప్రముఖ వైద్యులతో ఈ మారుమూల గ్రామాల ప్రజలకు ఆదివాసి గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఈ శిబిరానికి అనారోగ్యంతో వచ్చినటువంటి రోగులు పరీక్షలు నిర్వహించి మెరుగైన ప్రైవేటు ప్రభుత్వ మందులను పంపిణీ చేయడం జరిగిందని వారన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో అనారోగ్యంతో



చికిత్స చేయించుకున్న వారు 395 మంది పాల్గొన్నారని పట్టణ ప్రాంతాలనుంచి ఉచిత వైద్య శిబిరానికి వచ్చినటువంటి ప్రముఖ వైద్యులు ఈ మారుమూల గ్రామంలో ఆదివాసి గిరిజనులే ఎక్కువగా నివసిస్తుంటారు వీరికి రెక్క ఆడితే కానీ డొక్కాఆడని పేదవాళ్లు ఉన్నారని కనుక అనారోగ్యంతో ఇబ్బందులు బాధపడేవారు ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టి మెరుగైన వైద్యశాలలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ వైద్యశాలలో ఉన్నటువంటి డాక్టర్లను సంప్రదించాలని రోగికి వచ్చే రోగాన్నిబట్టి ప్రభుత్వ వైద్యశాలలో తగ్గకపోతే మెరుగైన వైద్యం కోసం డాక్టర్ సలహా తీసుకొని మా వైద్యశాలలకు వచ్చి చికిత్స చేయించుకోగలరని పేద ప్రజలకు మేము చికిత్స చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారన్నారు. అనవసరంగా చిన్న చిన్న రోగాలకు లక్షల ఖర్చు పెట్టి ప్రైవేట్ వైద్యశాలల చుట్టూ తిరగవద్దని ఎక్కడైతే మీకు మెరుగైన వైద్యం తక్కువ ఖర్చుతో అవుతుందో డాక్టర్ల సలహాలు తీసుకొని వెళ్లాలని వారన్నారు. ఇంకా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పేద ప్రజలకు ఏర్పాటు చేయడంతో మండలంలో ప్రజలు ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ తాహశీల్దార్ శ్రీనివాస యాదవ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బదిలీ ఉద్యోగులను సన్మానిస్తున్న తహశీల్దార్ బదిలీ ఉద్యోగులకు సన్మానం

ములకలపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలం తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బదిలీ ఉద్యోగులను తహశీల్దార్ గనియ శుక్రవారం సన్మానించారు. గ్రామపాలన అధికారుల నియామకంలో భాగంగా ములకలపల్లి తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రికార్డు అసిస్టెంట్లు పాండు, జమీర్, జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ రవిలు సొంత జిల్లా సంగారెడ్డికి బదిలీపై వెళ్లగా వారిని ఆయన సత్కరించారు. అదేవిధంగా గతంలో రెవెన్యూశాఖలో పనిచేసిన గ్రామపాలన అధికారులుగా ఐదుగురిని మండల పరిధిలోని ములకలపల్లి, జగన్నాధపురం, పూసుగూడెం, మూకమామిడి, తిమ్మంపేట గ్రామాల్లో బి.కోటేశ్వరరావు, పి.నవీన్, బి.శ్రీనివాస్, జాడి నర్సింహారావు, ఈసం విజయలక్ష్మిలు నియమాకం పొందగా జాయినింగ్ రిపోర్టు తహశీల్దార్కు అందజేశారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలల డైలీవేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**- నిరవధిక సమ్మెకు సీఐటీయూ సంఘీభావం**

ములకలపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :



గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని కమలాపురం ఆశ్రమ పాఠశాల ఎదుట డైలీవేజ్ వర్కర్ల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల వసతిగృహాల్లో పనిచేస్తున్న డైలీవేజ్, పార్ట్ టైం వర్కర్లకు గత 30 ఏళ్లుగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారని కానీ ఇప్పుడు 2021 జూన్ 15న బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్థికశాఖ విడుదల చేసిన జీవో 64 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చారని దీనివల్ల వేతనాలు తగ్గుతున్నాయని, వారికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 212 జీవోను సవరించి 2014 నాటికి ఐదేళ్ల సర్వీసు ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని, సమ్మెకాలపు వేతనాలు వర్కర్లకు వెంటనే చెల్లించాలని, పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండు జతల యూనిఫాం, ఐడీ కార్డులు, ప్రమాద బీమా రూ.10లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు, మట్టి ఖర్చులకు రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల నాయకులు సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. ఈ సమ్మెలో డైలీవేజ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మోకాళ్ల వెంకటమ్మ, ఊరెబెద్ది లక్ష్మి, సడియం పద్మ, జాటోత్ మంగమ్మ, సడియం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ కోరారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రాజేందర్ మాట్లాడుతూ... కక్షిదారులు తమ వివాదాలను సామరస్యంగా, త్వరగ పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజీకి వచ్చే సివిల్, క్రిమినల్, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించుకోవచ్చని, సమయము డబ్బు ఆదా అవుతుందని తెలిపారు.




# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో విద్యార్థి నాయకుల బాధ్యతల అప్పగింత

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీ యందు గల శ్రీ చైతన్య స్కూల్ నందు శుక్రవారం నాడు విద్యార్థి నాయకుల బాధ్యతల అప్పగింత కార్యక్రమం ఇన్వెస్టిట్యూడ్ సరమని ఘనంగా నిర్వహించడం జరిగినది. హెడ్ బాయ్ హెడ్ గర్ల్ డిప్యూటీ హెడ్ బాయ్ డిప్యూటీ హెడ్ గర్ల్ స్పోర్ట్స్ కెప్టెన్ సి సి ఏ కెప్టెన్లతో పాటుగా కింగ్స్ మొగల్స్ ఫారోస్ సీజర్స్ గ్రూపులకు బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏజీఎం జయప్రకాష్, ప్రిన్సిపల్ రమ్య , డీన్ మధు, సీ ఇన్చార్జి నాగబాబు, జోనల్ ఏవో ప్రవీణ్ కుమార్, జోనల్ పిఈటి సంతోష్, జోనల్ డిటిపి నరసింహారావు, పాఠశాల పిఈటిలు కోటేశ్వరరావు, పూర్ణిమ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే జారే

చంద్రుగొండ ప్రభాతవార్త :




చంద్రుగొండ మండలం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా 15 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి అన్నారు ఉచిత కరెంటు ఉచిత బస్ ప్రయాణం ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా రుణమాఫీ ఇలా ఎన్నో రకాలుగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారు అన్నారు. అనంతరం బెండలపాడు గ్రామంలో ఈనెల మూడున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో నూతన వస్త్రాలు రెండు కుటుంబాల వారికి అందించిన మిగిలిన 22 కుటుంబాల వారికి ఇంటింటికి తిరిగి నూతన వస్త్రాలను అందజేసినారు. దీంతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపిస్తూ స్వాగతాలు పలికారు పలువురు శాలువాలతో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలోని ఆ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**చుంచుపల్లి, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:** విద్యుత్ లైన్ మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేడబడునని కొత్తగూడెం ఏడీఈ హేమచంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లగూడెం, బస్ స్టాండ్, బెర్లిపేట్, బర్మా క్యాంప్, విద్య నగర్, రాంనగర్, ఎన్‌కే నగర్, రామాంజనేయ కాలనీ, వేంకటేశ్వర కాలనీ, గాంధీ కాలనీ, వికలాంగుల కాలనీ, ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలి

**- లక్ష్య సాధనలో పోలీసు శాఖకు తోడ్పాటు అందించాలి**

**- అవగాహన సదస్సులో మధిర రూరల్ సీఐ డోంగరి మధు**

మధిర ప్రభాతవార్త:

ఉజ్వల భవిష్యత్తు తో దేశ భవిష్యత్తుకు వెన్నెముక కావలసిన యువత చెడు వ్యసనాలకు బానిస గా మారుతోందని మధిర రూరల్ సీఐ డీ.మధు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మధిర మండల పరిధిలోని సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల సిరిపురం లో మాదకద్రవ్యాల నిర్మూలన యువత బాధ్యత అనే అంశంపై కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఎస్ఎన్ శాస్త్రి అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా సిఐ మధు మాట్లాడుతూ దేశ భవితకు పట్టుకోమ్మలు యువత సరైన మార్గంలో నడిస్తేనే దేశ భవిష్యత్తు ఉజ్వల గా ఉంటుందని అన్నారు. యువత పూర్తిగా చదువులో నిమగ్నమై సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. ముఖ్యంగా సెల్ ఫోను లేకపోతే జీవితమే లేదు అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారని, చూడకూడని సైట్లు ఓపెన్ చేసి చూస్తే కూడా వెంటనే కేసు బుక్ అవుతుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. మాదకద్రవ్య వ్యాపారులు ముఖ్యంగా యువతను అందులోను మీ వయసు వారిని అంటే టెన్త్ నుండి ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు గంజాయి బ్రౌన్ షుగర్ వంటి వాటిని ఏదో ఒక రూపంలో



అలవాటు చేసి దానికి బానిసలుగా మార్చి వారి జీవితం దుర్భరం చేస్తున్నారని అటువంటి వారి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు . ఒకవేళ తెలియక తీసుకున్నా కూడా దాని నుంచి వెంటనే బయటపడేలా టోల్ ఫ్రీ నెంబర్లకు కానీ తల్లిదండ్రులకు కానీ అధ్యాపకులు కానీ తెలియజేసి వారి సహాయం తీసుకోవాలని కోరారు. చెడు వ్యసనాలు మత్తుపదార్థాలు డ్రగ్స్ కు వ్యతిరేకంగా నిర్మూలనక్కై ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక బాధ్యత పోరులో యువత భాగస్వాములై గురు తన బాధ్యత నిర్వహించవలసిన అవసరం ఉన్నదని సిఐ కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ యుక్త వయసులో ఉన్న విద్యార్థులు హార్మోన్ల ప్రభావంతో ఆకర్షణకు లోనై ప్రేమ పేరుతో మోసపోయి ఇబ్బందులకు గురికావద్దని 18 సంవత్సరాల యువతీ యువకులు ఇష్టపూర్వకంగా శారీరకంగా కలిసిన కూడా పోక్సో కేసులో దోషిగా చూపబడతారని అన్నారు. ఫోక్సు చట్టం కఠినమైనదని ఈ కేసు లో బుక్ అయినవారు వారి ఉజ్వల జీవితాన్ని నష్టపోవాల్సి వస్తుందని ఎస్ఐ తెలిపారు. యువత మత్తు పదార్థాలు అసాంఘిక కార్యకలాపాలు ఈవ్ టీజింగ్ మహిళలు యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని హితువు పలికారు. ఆడపిల్లలు కూడా ఏ సమస్యలైనా కూడా ధైర్యంగా ఎదుర్కోవాలని ధైర్యం చెప్పారు. మనం చదువుకునే విద్యాసంస్థలు గుడి లాగే పవిత్రమైనవి కాబట్టి వాటిలో అసాంఘిక శక్తులు ప్రవేశించినట్లయితే వారి గురించిన సమాచారం పోలీసులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో హై స్కూల్ హెచ్ఎం మురళి, స్టూడెంట్ కౌన్సిల్ టీచర్ విజయలక్ష్మి , నరసింహ రావు, అధ్యాపకులు పద్మలత పలువురు కళాశాల అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# నాగపూర్ హైవే అండర్ పాస్ ఎత్తు పెంచాలని రైతుల ధర్నా

మధిర సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :



అమరావతి నాగపూర్ హైవే రహదారి సిరిపురం ఎండపల్లి గట్టు వద్ద మిట్ట గూడెం వెళ్లే రహదారి సమీపంలో ఏర్పాటు చేసే అండర్ పాస్ ఎత్తు పెంచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రైతులు గ్రామస్తులు నిరసన ధర్నా నిర్వహించారు. సిరిపురం ఎండపల్లి గట్టు వద్ద నిత్యం భారీ వాహనాలు తిరుగుతున్నాయని అదే విధంగా అదే ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేయటం కూడా జరిగిందని, ఈ నేపథ్యంలో అటుగా భారీ వాహనాలు వెళ్లే అవకాశం ఉన్నందున రైతులకు వ్యాపార వాణిజ్యానికి అనువుగా ఉపయోగపడే విధంగా అండర్ పాస్ ఎత్తు పెంచాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో సిరిపురం మిట్ట గూడెం పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించాలి

**- సిపిఐ మండల కార్యదర్శి యంగల**

బోనకల్, ప్రభాతవార్త:



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట దినోత్సవాన్ని సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మోటమర్రి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మరీదు హనుమంతు స్మారక స్థూపానికి పూలమాలలు వేసి వారోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ ప్రాంత విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దొరలు, భూస్వాములు, జాగీర్ దార్ల గడీలను బద్దలుకొట్టిన మహోత్తర ఉద్యమం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని అన్నారు. కమ్యూనిస్టులు చేసిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజుహైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన దినమే సెప్టెంబర్ 17 అని అన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యల సాధన దిశగా కమ్యూనిస్టు పార్టీ ముమ్మరం చేయాలని కోరారు. ప్రభుత్వం సెప్టెంబర్ 17న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం పేరుతో ఉత్సవాలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. నాటి సాయుధ పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేసేందుకు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆనందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, శాఖ కార్యదర్శి వంగాల కృష్ణ, మరీదు నాగేశ్వరరావు, మరీదు రాము, స్రవంతి, వంగాల అబ్బులు తదితరులు నిర్వహించారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఎస్సై పొదిలి వెంకన్న**

బోనకల్, ప్రభాతవార్త:



బ్రాహ్మణపల్లి బస్టాండ్ ప్రాంతంలో ఇసుక ట్రాక్టర్లు బాధ్యత రహితంగా నడుపుతున్నటువంటి డ్రైవర్స్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా డాక్యుమెంట్ సరిగా లేకపోయినా ఇసుక ట్రాక్ పై పచ్చటి మ్యాట్లు అమర్చపోయినా ఫైన్ విధించడం జరుగుతుందని బాధ్యతాయుత రహితంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పొదిలి వెంకన్న హెచ్చరించడం జరిగింది. అంతేకాకుండా సరైన డాక్యుమెంట్స్ లేనటువంటి ఇసుక ట్రాక్టర్లకి ఫైన్ కూడా విధించడం జరిగింది. అక్రమ ఇసుక రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మనసు మార్చుకున్న పెంట్యాల పుల్లయ్య

**- అభివృద్ధి కోసం భట్టితో కలిసి అడుగులు వేసేందుకు సిద్ధం**

**- హైదరాబాదులో నందిని విక్రమార్కతో భేటీ**

చింతకాని సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:





చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య కాంగ్రెస్లో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల కొద్ది రోజుల క్రితం ఆయన స్వయంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను కలిసేందుకు హైదరాబాదులోని ప్రజా భవన్ కు వెళ్లిన సంగతి విధితమే. పార్టీలో చేరికకు సంబంధించి రాజకీయ సమాలోచనలు పార్టీలో చేరడం ద్వారా నియోజకవర్గ పరిధిలోని చింతకాని మండలానికి అభివృద్ధి ఫలాల అంశం, రాజకీయంగా కాంగ్రెస్ పార్టీలో తనకు తనతో పాటు పార్టీలో చేరిన అనుచర గణానికి సముచిత స్థానం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భవిష్యత్తులో సీట్ల కేటాయింపు తదితర అంశాలపై ప్రతిపాదనలతో భేటీ జరిగినట్లు ప్రభాతవార్త వెల్లడించిన సంగతి విధితమే. కాగా తాను డిప్యూటీ సీఎం ను కలిసిన విషయం యదార్థమే అని అయితే కేవలం స్థానిక సమస్యలు సమస్యలు అభివృద్ధి అంశాలపై మాత్రమే చర్చించినట్లు తాను పార్టీ మారే ఆలోచన లేదన్న విషయాన్ని పెంట్యాల పుల్లయ్య ప్రచారమాధ్యమాలకు లేఖ ద్వారా వెల్లడించిన విషయం కూడా విధితమే. ఇదిలా ఉండగా ఆయనకు అన్ని విధాల అనుకూల సానుకూల పరిస్థితులను కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హామీ ఇవ్వడంతో మనసు మార్చుకున్న పెంట్యాల పుల్లయ్య శుక్రవారం హైదరాబాదులో డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని విక్రమార్కతో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి తోపాటు పలువురు నాయకులు తో కలిసి సమావేశమయ్యారు. నందిని విక్రమార్క ఎదుట పార్టీలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిన ఆయన ఈ కార్యక్రమానికి సంబంధించి డిప్యూటీ సీఎంతో భేటీ అనంతరం చేరిక ముహూర్తం అంశంపై చర్చించనున్నట్లు తెలిసింది. మధిర నియోజకవర్గం లో అధికార కాంగ్రెస్ పార్టీ త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికలు మున్సిపాలిటీ ఎన్నికలలో పూర్తిస్థాయి ఆధిపత్యంతో పాటు ఏకగ్రీవాలను చేసుకునే దిశగా అడుగులేస్తున్న క్రమంలో పెంట్యాల పుల్లయ్య లాంటి ప్రతిపక్ష పార్టీ ముఖ్య నాయకులను పార్టీలో చేర్చుకునే అంశంతో తొలి అడుగు వేయడంతో నియోజకవర్గంలో గులాబీ పార్టీ తో పాటు ఇతర పార్టీల నుండి చేరికలకు ద్వారం తెలిసినట్లయింది. త్వరలోనే మధిర నియోజకవర్గంలో మండలాల పరిధిలో భారీ ఎత్తున చేరికలకు అవకాశం ఉండనున్నదని జిల్లా నాయకత్వ బాధ్యులు వెల్లడించడం గమనార్హం.

# రెవిన్యూ.. ఇన్స్పెక్టర్ Iగా షేక్, వహీదా సుల్తానా బాధ్యతలు స్వీకరణ..



బోనకల్, ప్రభాతవార్త : మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా షేక్. వహీదా సుల్తానా గిరిధర్ 1 శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. షేక్. వహీదా సుల్తానా ముదిగొండ మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ డిప్యూటేషన్ పై బోనకల్ మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మండల పరిధిలోని రెవిన్యూ సమస్యలు పరిష్కరిస్తానని తెలియజేశారు.

# భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కాంగ్రెస్ పార్టీనా..? బిఆర్ఎస్ పార్టీనా..?

## - బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వద్దకు ఎమ్మెల్యేను సాధ్నారగా ఆహ్వానిస్తున్నాం..

## - తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే వైఖరిపై బిఆర్ఎస్ సీనియర్ నేతలు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ..



*భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:*

నియోజకవర్గంలోని బారాసా కార్యకర్తల కష్టం మీద కారు గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే వెంకట్రావు పార్టీ మారి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాట వాస్తవం అని పార్లమెంటు ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన బలరాం నాయక్ గెలుపు కొరకు ప్రచారం చేసినది వాస్తవం కాదా. జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి గారి ఇంట్లో రేవంత్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న మాట వాస్తవం కదా. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో కాంగ్రెస్ నేతల ఫ్లెక్సీలు బ్యానర్లు ముద్రించి వేపించింది వాస్తవం కాదా, అన్ని మరిచిపోయి పదవి పోతుంది అని భయంతో నేను టిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాను కాంగ్రెస్ పార్టీలో చేరలేదు ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి కలిశాను అని చెప్పటం ఆశ్చర్యకరంగా ఉందని. కాంగ్రెస్ పార్టీలో చేరలేదు కానీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య గారితో కలిసి నడుస్తా అంటే ఏమిటో మిరే చెప్పాలని అన్నారు భారాస నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణలు అన్నారు.. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు నిజంగా బిఆర్ఎస్ పార్టీలో కొనసాగితే అంబేద్కర్ సెంటర్ వద్ద ఆఫీస్ కి సాధారంగా స్వాగతం చెబుతామని రావాలని విజ్ఞప్తి చేశారు.. లేకపోతే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్దకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వస్తారని మీరైనా సాధారణంగా ఆహ్వానించి బిఆర్ఎస్ కండువా కప్పుకోవాలని కోరారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్,కోలారాజు, బత్తుల నరసింహులు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, రావూరి రవి కిరణ్ కొలిపాక శివ, గోసుల వెంకట శ్రీనివాస్, తదితరులు ఉన్నారు

# కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా





*భద్రాచలం క్రైం ప్రభాతవార్త:*

కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. గత బదు రోజులుగా స్థానిక ఆర్టిసి డిపో పరిధిలోని టిమ్ డ్రైవర్లు చేస్తున్న నిరసనకు ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ టిమ్ డ్రైవర్లు కోరేవే గొంతెమ్మ కోర్కెలు కాదని అన్నారు. డిఎం ఒంటెద్దు పోకడలతో కార్మికులపై పనిభారాన్ని మోపుతూ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా శ్రమను దోచుకుంటున్నారని మండిపడ్డారు. టిమ్ డ్రైవర్లు ప్రయాణికులకు వాటర్ బాటిల్స్ అందించడంతో పాటు దారి పొడవునా కార్గో పార్సీళ్లు ఇవ్వడం తీసుకోవడం, రిజర్వేషన్లు చెక్ చేసుకోవడం, ప్రయాణికులకు టిక్కెట్లు ఇవ్వడం వంటి పనులు చేయాల్సి వస్తుందని, ఒక్క డ్రైవర్ ఇన్ని పనులు చేయడం ఎలా సాధ్యమన్నారు. హైదరాబాద్, విశాఖపట్నం, కాకినాడ వంటి లాంగ్ సర్వీసులకు వెళ్లే వారికి కండక్టర్ను ఇవ్వాలని, రీజియన్ పరిధిలోని మిగతా డిపోల మాదిరిగానే కిలో మీటర్లు నిర్ణయించాలని ఇవ్వాలన్నారు. పనిభారం అధికమైతే డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం కష్టతరం అవుతుందని, దీనిని డిఎం వునరాలోచన చేసుకోవాలన్నారు. దీనిపై ఆర్ఎం స్పందించి చర్యలు తీసుకోవాలని, ముందు డ్యూటీలకు వెళ్లండి తర్వాత సమస్యలు పరిష్కరిస్తామంటే కుదరదని అన్నారు. సిపిఐ కార్మికులకు అండగా ఉంటుందని, న్యాయమైన సమస్యలు పరిష్కరించకుంటే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియూసి) రాష్ట్ర కార్యదర్శి కందుల భాస్కర్, జీఎస్ నారాయాణ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సి న అధికారులు లక్షలాది రూపాయల వేతనాలు తీసుకుంటూ ఏసీ గదుల్లో ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. కార్మికులపై పని భారాన్ని మోపుతూ పైచాచిక అనందనాన్ని ప్రదర్శిచడం సరైంది. టిమ్ డ్రైవర్ల ప్రాణాలతో చెలగాటం ఆడినా, సమస్యలను పరిష్కరించకున్నా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్, ఏఐటీయూసి పట్టణ కార్యదర్శి కంభంమెట్టు శ్రీనివాస్, నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, వంక మహేష్, శోభన్, జగన్ పాటు ఆర్టిసి టిమ్ డ్రైవర్లు బిఆర్ రావు, రవిబాబు, యుగేంధర్, ఏకే రావు, కమలాకర్, యాకయ్య, ప్రతాప్తోతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాధనికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

## - సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా సీతారాం ఏచూరి వర్ధంథి సభ



*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

మతోన్మాధనికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సీతారాం ఏచూరి స్ఫూర్తితో కార్యకర్తలు ఉద్యమాలకి సిద్ధం కావాలని సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు యలమంచి రవికుమార్ పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలో ఉన్న సీపీఎం పార్టీ కార్యాలయం వద్ద సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం యలమంచి వంశీకృష్ణ జరిగిన సీపీఎం పార్టీ కార్యకర్తల సమావేశంలో యలమంచి రవికుమార్ మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే విద్యార్థి ఉద్యమాలలో పాల్గొని చైతన్యం తీసుకువచ్చారని, అన్ని రాజకీయాల పార్టీల ఏకం చేస్తూ, బీజేపీపై పోరాడిన నాయకుడాని ఆయన అన్నారు. రానున్న ఎన్నికలలో దుమ్ముగూడెం మండలంలోని సీపీఎం పార్టీకి పూర్వ వైభవన్ని తీసుకురావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ, యలమంచి శ్రీనుబాబు, బొల్లి సత్యనారాయణ, సరియం కోటేశ్వరరావు, కొమరం చంటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోండి

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలలో విద్యార్థులకు కల్పిస్తున్న పలు సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ విద్యార్థులకు తెలిపారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం సాయంత్రం తహసిల్దార్ సందర్శించి వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు యూనిఫామ్, బెడ్ షిట్స్, షూలను అందించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్డెన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కృష్ణ సాగర్ ఆర్ ఐటిఐలో మూడవ దఫ అడ్మిషన్లు ఈ నెల15 నుండి ప్రారంభం

*బూర్గంపహాడ్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:*



ప్రభుత్వ ఆర్ ఐటిఐ ఏటిసి భద్రాచలం, కృష్ణ సాగర్ నందు 2025 వాక్ ఇన్ అడ్మిషన్ కొరకు విద్యార్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల కోరుచున్నట్లు ఆర్ ఐ టి ఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ సెషన్ కొరకు ఎన్ సి వి టి ప్యాటర్న్ క్రింద వివిధ ఇంజనీరింగ్ నాన్ ఇంజనీరింగ్ ఐటిఐ ఎటిసి ట్రేడ్స్ లలో శిక్షణ పొందటానికి ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ. భద్రాచలం, కృష్ణసాగర్ నందు మొదటి దఫా, రెండవ దఫా, మూడవ దఫా లో మిగిలిన సీట్ల కొరకు వాక్ ఇన్ అడ్మిషన్ లు ఈనెల15 నుండి 30వ తేదీ మధ్యాహ్నం1:00 వరకు దరఖాస్తులు కోరబడుచున్నట్లు ఆయన అన్నారు. ఆన్‌లైన్ వెబ్ సైట్‌లో నిజ ధృవపత్రాల ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని,ప్రతి రోజు హాజరు అయిన అభ్యర్థులు మెరిట్ ప్రాతిపదికన మాత్రమే సీట్లు కేటాయించబడతాయని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ. భద్రాచలం కృష్ణసాగర్ లో వాక్ ఇన్ అడ్మిషన్స్ కొరకు ఈనెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు వాక్ ఇన్ అడ్మిషన్స్ కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని, కావున ప్రభుత్వ ఆర్ ఐటిఐ ఎటిసి భద్రాచలం, కృష్ణసాగర్ లో సీట్లు పొందాలనుకునేవారు నిర్ణీత సమయంలో ఐటిఐ రిజిస్ట్రేషన్ ఫాం. ఒరిజినల్ సర్టిఫికెట్స్ 10 వతరగతి మెమొ,కులం సర్టిఫికెట్లు, 1 నుండి 10 వ తరగతి వరకు బోనఫైడ్ సర్టిఫికెట్లు , టిసి ఇతర సంబంధిత ప్రభుత్వ ఐటిఐ ఏ టి సి భద్రాచలం, కృష్ణసాగర్ లో హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు.వాక్ ఇన్ అడ్మిషన్స్ 2025 కొరకు ఆసక్తి గల అభ్యర్థులు ఇంతకుముందు అప్లై చేసుకొని అభ్యర్థులు కొత్తగా ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి. అయితే, ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ నమోదు చేసుకోనవసరం లేదు. ఇట్టి అవకాశమును అర్హులైన అభ్యర్థులు వినియోగించు కోగలరని ఆయన కోరారు.

# గోవులను రోడ్లపై వదలకుండా చర్యలు తీసుకోవాలి

## - పంచాయతీ ఈవోకు వినతి పత్రం

*సారపాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:*

సారపాక సెంటర్లో వీధులలో తిరుగుతున్న గోవుల యజమానులను పిలిపించి రోడ్లపై తిరగకుండా చూసే విధంగా చేయాలని గ్రామపంచాయతీ ఈవో మహేష్ కు శుక్రవారం జాతీయ మానవ జంతు హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధి గోవిందరెడ్డి, హ్యూమన్ రైట్స్ ప్రతినిధి రామారావు లు వినతి పత్రం అందించారు. గ్రామంలోని ప్రధాన కూడలిలలో రోడ్లపై తిరుగుతూ రాత్రి పగలు తేడా లేకుండా అటు వాహనదారులకు తగలడం ప్రమాదాలకు గురికావడం ఇటు పెద్ద వాహనాలు తగిలి అవి దెబ్బలు తగలడం మరణించడం, దుకాణాల ముందు ఆహార పదార్థాలు తిని ఫుడ్ పాయిజన్ కావటం జరుగుతుంది ,కావున పశువుల యజమానులు వాటిని ఇంటి దగ్గరే ఉంచుకొని పరిరక్షించుకోవాలని లేనియెడల పంచాయతీ తరపున స్వాధీనం చేసుకొని గోశాలకు తరలించడం లేదా ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాటిని తరలించటం యజమానుల మీద చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ ప్రజలకు, పశువులకు ఇబ్బంది లేకుండా చూడాలని పంచాయతీ ఈవోని కోరారు.



# జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

- అక్రమ కేసు ఉపసంహరించుకోకపోతే ఆందోళనలకు పిలుపునిస్తాం
- టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావుకు వినతి



**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం లోని పిఏసీఎస్ కేంద్రం వద్దయూరియా కొరతతో రైతులు పడే కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వీడియో కవరేజ్ లో ఉన్న టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) జాతీయ కౌన్సిల్ సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లాల "టి న్యూస్ ఛానెల్" ప్రతినిధి వెన్నబోయిన సాంబశివరావుపై అదేవిధంగా వీడియో జర్నలిస్టు, 4జి కిట్ టెక్నీషియన్ లపై కొనిజర్ల మండల పోలీసులు పెట్టిన అక్రమ కేసులను పున పరిశీలించి తక్షణమే ఉపసంహరిం చుకోవాలని విజ్ఞప్తి చేస్తూ శుక్రవారం టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిల ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ.... జర్నలిస్టులపై న అకారణంగా పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని అడిషనల్ డిసిపిని కోరారు. లేదంటే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చేందుకు కార్యాచరణ చేస్తామని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలిచే జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడాన్ని ఆయన ఖండించారు. కేసులు పెట్టి జర్నలిస్టుల స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి, శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణ ఉదయ్, హరీష్ వనం నాగయ్య చక్రవర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి గుద్దేటి రమేష్ కార్యదర్శి, రాంబాబు, జిల్లా నాయకులు ఆతోటి శ్రీనివాస్ కోటేశ్వరరావు, తిరుపతి శ్రీనివాసు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ లో పన్నుల వసూళ్లలో కీలక వార్డు వార్డ్ ఆఫీసర్లు కీలకం

- ఆర్ఓ యాకుబ్ పాషా



**ఖమ్మం కార్పోరేషన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**

మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంటి పన్నులు వసూళ్లలో వార్డ్ ఆఫీసుల్లో కీలకమని రెవెన్యూ ఆర్ ఓ యాకూబ్ పాషా పేర్కొన్నారు. ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆర్ ఓ యాకూబ్ పాషా, వార్డ్ ఆఫీసర్లతో కీలక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సంబంధిత విధులపై వారికి సవివరంగా సూచనలు అందించారు. వార్డ్ ఆఫీసర్లు తమ డివిజన్లలో చేపట్టవలసిన కర్తవ్యాలు, రెవెన్యూలో వారి పాత్ర, అండర్ అసెస్మెంట్ మరియు సెల్ఫ్ అసెస్మెంట్ ప్రక్రియలపై పూర్తి అవగాహన కల్పించారు. అలాగే ప్రాపర్టీ టాక్స్, వాటర్ టాక్స్ వసూళ్లు సమయానికి జరగడానికి అనుసరించవలసిన చర్యలను వివరించారు. రెవెన్యూ వసూళ్లలో ప్రతి ఒక్కరు కట్టుదిట్టంగా వ్యవహరించి, పన్నుల వసూళ్ల శాతాన్ని పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు.

# సోషల్ మీడియా తప్పుడు వార్తలు నమ్మకండి

- అసత్య కథనాలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలు
- విలేకరుల సమావేశంలో సాయిరాం హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ జంగాల సునీల్ కుమార్




**ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**

"ఠాగూర్ సీన్ రిపీట్ మృతదేహానికి చికిత్స" అంటూ సోషల్ మీడియాలో వచ్చిన తప్పుడు వార్తలను నమ్మవద్దని, అటువంటి తప్పుడు వార్తలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ఖమ్మంలోని సాయిరాం ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ జంగాల సునీల్ కుమార్ అన్నారు. ఐఎంఏ నాయకులతో కలిసి ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జంగాల సునీల్ కుమార్ మాట్లాడుతూ... సాయిరాం హాస్పిటల్ పై కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను ప్రచురించి ప్రజల్లో అభద్రతాభావాన్ని కలిగించే విధంగా చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. 13 సంవత్సరాల బాలుడు కామెర్లు, తీవ్రమైన లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ నాటు వైద్యం తీసుకుంటూనే హైదరాబాద్ స్థాయిలో అనేక ఆసుపత్రులు చుట్టూ తిప్పారని, కొన్ని రోజులపాటు ఓ దేవాలయంలో ఉంచారని పేషంట్ కండిషన్ తీవ్రతరం కావడంతో తమ ఆసుపత్రికి తీసుకొచ్చారని తెలిపారు. ఆ సమయంలో ఐసీయూలో ఉన్న పేషెంట్ బ్రతికే ఉండి కాళ్లు చేతులు ఆడించటం పేషంటు బంధువులు చూశారని తెలిపారు. దానికి సంబంధించిన వీడియోలు కూడా బంధువులకు చూపించామని రోగి తీవ్రవిషమ పరిస్థితిలో ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వేరే ఆసుపత్రికి తీసుకు వెళ్ళమని రిఫర్ చేశామని తెలిపారు. పేషెంట్ ను తీసుకు వెళుతున్న క్రమంలో మార్గమధ్యమంలో చనిపోయాడని తెలిపారు. తమ ఆసుపత్రి పై తప్పుడు ప్రచారం చేసేందుకు "ఠాగూర్ సినిమా రిపీట్ మృతదేహానికి చికిత్స" అంటూ సోషల్ మీడియా గా అసత్య ప్రచారం చేశారని, తప్పుడు వార్తలు రాశారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు వార్తలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఐఎంఏ నాయకులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ లు మాట్లాడుతూ...డాక్టర్లు తమ వృత్తి ధర్మంలో భాగంగా పేషంటును బతికించడానికి ప్రయత్నం చేస్తారే తప్ప ప్రాణాలు తీయడానికి కాదని అన్నారు. పేషంటు పరిస్థితి ఆందోళనకరంగా ఉందని బాధితులకు ముందే చెప్పడం జరిగిందని, జరిగిన పరిణామంపై డాక్టర్లను దోషులుగా చిత్రీకరించాలనుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా, వివరణ తీసుకోకుండా ఆసుపత్రులు, డాక్టర్లపై తప్పుడు వార్తలు రాసి బదనాం చేయాలనుకోవడం అవివేకం అని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ జంగాల స్వాతి, డాక్టర్ విజస్ వర్మ, డాక్టర్ సుజేంద్ర రెడ్డి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా వారి స్వర్ణ సింహాసనమునకు రూ.50 వేల విరాళం



**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:** భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి ఆలయానికి రూ. 51,116/- శుక్రవారం విరాళం అందింది. భద్రాచలంలో ఉంటున్న యాటకాని సత్యవతి బాబా వారికి చేయించ తలపెట్టిన స్వర్ణ సింహాసనమునకు బంగారు పూతతో విరాళంను ఆలయ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావుకు అందించారు. అర్చకులు గోత్రనామాలతో అర్చన జరిపి ఆశీర్వచనం చేశారు. కోశాధికారి దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# మరణించిన కుటుంబాలను పరామర్శించిన వడ్డెబోయిన

**ఖమ్మం కార్పోరేషన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని 25వ డివిజన్ పలు వీధులకు చెందిన చల్ల. సక్కుబాయి, వంజాకు. రంగయ్య, గుజ్జరు. బీమా భాయ్... ఆకస్మిక మరణం పట్ల 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్, వడ్డెబోయిన. నరసింహారావు వాళ్ల నివాసాలకు వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వాళ్ళ కుటుంబాలకు సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు. శ్రీనివాస్, రాకుండే. కృష్ణ, చల్లా. మోహన్ రావు, గోజే. వీరన్న, కంబాల అచ్యుత, సైదాబీ, మంగమ్మ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అడిషనల్ ఇన్స్పెక్టర్‌గా అప్పలనాయుడు

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**




రిజర్వు ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ట్రాఫిక్ అదనపు ఇన్స్పెక్టర్ గా భాద్యతలు స్వీకరించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో భాద్యతలు చెప్పటారు. అనంతరం అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు గారిని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అజందజేశారు. ట్రాఫిక్ లో పనిచేసిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాంబాశివరావు ను పోలీస్ హెడ్ క్వాటర్స్ లో తిరిగి రిపోర్ట్ చేయవలసిందిగా ఆదేశించారు.

# రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ లో రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ ను అదనపు కలెక్టర్ సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. నూతన యార్డు నిర్మాణం పూర్తి అయిన సందర్భంలో కార్యాలయ భవనము, మార్కెట్ యార్డు నిర్మాణాలు పరిశీలించి క్రయ, విక్రయాలకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఇంకనూ అవసరం ఉన్న వసతులను త్వరగా ఏర్పాటు చేసుకొని మార్కెట్ ను వినియోగదారులకు అందుబాటులోకి తేవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, కార్యదర్శి పి. వీరాంజనేయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దశదిన కర్మలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కరకగూడెం, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని కిన్నెర కళ్యాణ మండపంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జీవిత భాగస్వామి అయిన పాయం ప్రమీల మాతృమూర్తి ఈశ్వరమ్మ గత కొన్ని రోజుల క్రితం మరణించగా వారి దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. వారితో పాటు బూర్గంపాడు మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు గాదె కేశవ రెడ్డి ,నాయకులు గంగిరెడ్డి వెంకట్ రెడ్డి,చెల్ల వెంకటనారాయణ,కరకగూడెం మండల నాయకులు మాజీ ఎంపిటిసి బిజ్జా రామనాథం,మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, పూణేం బుచ్చయ్య, దుర్గం కన్నయ్య, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 15న జరిగే ధర్నాను జయప్రదం చేయండి



అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12 :

మేముఎఎన్ఎం లమా, లేక కంప్యూటర్ ఆపరేటర్ లమా, ఆన్లైన్లో పని ఒత్తిడి తగ్గించాలని ఈనెల 15వ తారీకున మెడికల్ కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలనీ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చెయ్యబోతున్నామని ముందుగా ఈరోజు అశ్వాపురం ప్రభుత్వ వైద్య అధికారి సంకీర్తనకు ఎఎన్ఎంలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కమ్యూనికేబుల్ డీజీసెస్ ఏఎన్ఎం లతో స్క్రీనింగ్ టెస్ట్ లతోపాటు ఆఫ్ లైన్ లో రిపోర్ట్ తయారు చేయాలని గతంలో తెలియజేశారని, అదేవిధంగా ఏఎన్ఎం లు అందరూ చేయడం జరిగిందని,కానీ మళ్లీ ఇప్పుడు ఆఫ్ లైన్ తో పాటు ఆన్లైన్ కూడా చేయాలని ఒత్తిడి చేస్తున్నారని,ఆన్లైన్ చేసే పని ఏఎన్ఎం లది కాదని, ఆన్లైన్ పని ఏఎన్ఎం లకు సంబంధం లేదని, ఇప్పటికే చాలా యాప్స్ ఉండటం వలన తీవ్ర పని ఒత్తిడికి గురై అనేక మానసిక రుగ్మతలకు గురవుతున్నామని బీపీ, షుగర్, లాంటి అనేక వ్యాధులతో సతమతమవుతున్నామని,రోజుకి 10 నుండి 12 గంటల పాటు పనిచేయాల్సి వస్తుందని ఒకవైపు ఫీల్డ్ వర్క్ తోపాటు మరొకవైపు ఆన్లైన్ వర్కులు చేయలేకపోతున్నామని,ఏఎన్ఎం లను ఆన్లైన్ పని ఒత్తిడి తగ్గించాలని, ప్రభుత్వ మెడికల్ వైద్యాధికారి కి వినతిపత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ ఎన్ ఎంలు సుజాత ప్రమీల కౌసల్య తిరుపతమ్మ శాంతి రాజేశ్వరీ బిక్షమమ్మ బద్రమ్మ, రాములమ్మ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15, 16 తేదీల్లో స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ

**- ప్రిన్సిపాల్ బండారుపల్లి రవి**



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్12 :

ఈ నెల 15, 16 తేదీల్లో తెలంగాణ గిరిజన సంక్షేమశాఖ గురుకుల(బాలుర) డిగ్రీ కళాశాల మణుగూరు నందు డిగ్రీ ప్రథమ సంవత్సరం చేరుటకు స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బండారుపల్లి రవి తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన లేదా తత్సమాన అర్హత కల్గిన గిరిజన విద్యార్థులు తమయొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లు నేరుగా కళాశాలలో సమర్పించి అడ్మిషన్ పొందవచ్చునన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో మిలాద్ఉన్నబీ వేడుకలు




మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12 :

మణుగూరు పట్టణంలోని జమా మస్జిద్ సదర్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ఈద్ ఏ మిలాద్, మిలాద్ ఉన్ నబీ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. తొలుత సురక్షాబస్టాండ్ నుంచి పూలమార్కెట్, సినిమాహాల్ సెంటర్ మీదుగా అంబేద్కర్ సెంటర్, జమా మస్జిద్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జమా మస్జిద్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మోయినుద్దీన్, ఇస్మాయిల్, జావిద్, ఖాసీం, ముస్తాఫా, సిరాజ్, నూరుద్దీన్, అబ్దుల్లా, రహీంపాష, హుస్సేన్, వాహేద్, షారుక్, ఖమారే అలాం తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నతమైన వ్యక్తి సీతారాం ఏచూరి

**- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కనకయ్య, ఏజే.రమేష్**



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12 :

లౌకిక విలువల కోసమే పోరాడిన మహోన్నతమైన వ్యక్తి సీతారాం ఏచూరి అని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే.రమేష్లు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రామికభవన్లో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశరాజకీయ రంగంలో ఆయన లేనిలోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, నెల్లూరు నాగేశ్వరరావు, పిట్టల నాగమణి, కుంజా రాజు, కోండ్రు గౌరి, నర్సింహారావు, నైనారపు నాగేశ్వరరావు, సత్యవతి, కోటయ్య, మల్లేష్, సుదర్శన్, శ్రీను, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్లోజు రామకృష్ణకు ఘనసన్మానం



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కేసీహెచ్పీలో పనిచేస్తున్న డీవైఎస్ఈ కల్లోజు రామకృష్ణ బదిలీపై ఏరియాలోని 132కేవీ సబ్స్టేషన్కు వెళుతున్న సందర్భంగా ఆయనను శుక్రవారం కేసీహెచ్పీ డీజీఎం మదన్నాయక్ ఆధ్వర్యంలో అధికారులు, సూపర్వైజర్లు, కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీవైజీఎం ఆర్ఎస్.గౌడే, సేఫ్టీ ఆఫీసర్ లింగబాబు, ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## డైలీవేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**- జీవో నెంబర్ 64 అమలు నిలిపివేయాలి**

**- హాస్టల్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి**

**- సిఐటియు జేపీసీ డిమాండ్**

కరకగూడెం, ప్రభాతవార్త:




గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు కొమరం కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెను ప్రారంభించి వారు మాట్లాడారు. జీవో నెంబర్ 64 రద్దు వరకు ఈ సమ్మె కొనసాగుతుందని తెలియజేశారు. హాస్టల్ వర్కర్లను తక్షణమే పర్మినెంట్ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వీరి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని నెలల తరబడి వేతనాలు పెండింగ్లో ఉంచడం ఎంతవరకు సబమని ప్రశ్నించారు ఇదివరకే ఇస్తున్న వేతనాల్లో కోత విధించడం ఎంతవరకు కరెక్ట్ అని జీవో నెంబర్ 64 ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉండమని వేతనాలు తక్షణమే చెల్లించాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ,ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మాదాస్ అఖిల్, హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లు కొమరం ముసలయ్య, ఏడూళ్ల పాపయ్య,చర్ప చంటి,చంద్రకళ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు బారిన పడకుండా జాగ్రత్త పహించాలి

**- వైద్యురాలు దుర్గ భవాని**

పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12 :

సీజనల్ వ్యాధుల భారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్తలు వహించాలని పినపాక ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు దుర్గ భవాని సూచించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో పినపాక ప్రాథమిక వైద్యశాల పరిధిలో గల బీసీ,ఎస్సీ,ఎస్టి వసతి గృహాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి జ్వర లక్షణలు ఉన్న విద్యార్థులకు మందులను ఉచితంగా అందజేశారు.కళాశాల విద్యార్థులు ఏడుగురు పాఠశాల విద్యార్థులు 30 మందికీ పరీక్షలను నిర్వహించడం జరిగింది.వసతి గృహాల్లో భోజనశాలను పదార్థాలు నిల్వ ఉండే ప్రదేశాలను వైద్యులు పరిశీలించారు.అనంతరం వైద్యురాలి దుర్గాభవాని మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత అవసరంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,జ్వరం లాంటి లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి పరీక్షలు అనంతరం వైద్యుల సలహా, సూచనలను మందులను స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు మధు వైద్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## స్ట్రక్చరల్ మీటింగ్‌లో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై చర్చించాలి

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కు 20వేల రూపాయల బోనస్ తోపాటు, కార్మికుల జీతాలు పెంచాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ శుక్రవారం హైదరాబాదులో జరిగే స్ట్రక్చర్ మీటింగ్లో పాల్గొనే నాయకత్వాన్ని డిమాండ్ చేసింది. సింగరేణి ఎస్ అండ్ పిసి వద్ద ఇల్లందు జేఏసీ నాయకులు షేక్ యాకుబ్ షావలి, ఎస్ ఏ నబి, బానోత్ రామ్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్ర జేఏసీ నాయకత్వం , ఎమ్మెల్సీ కోదండరాం , రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఎమ్మెల్యే రామగుండం , సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ కి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యకి, జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యేకి, వినతి పత్రాలు అందజేస్తూ శుక్రవారం ప్రజాభవన్ కి సింగరేణి కాంట్రాక్ట్



కార్మికులు తరలివస్తున్న సందర్భంగా కార్మికులకు మద్దతుగా సహకారాన్ని అందించలని విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే కాంగ్రెస్ అధికార పార్టీ,కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు అందరికీ కలిసి వినతి పత్రాలు ఇవ్వటం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతుకు, ప్రధానంగా సింగరేణి ఏరియాలలో అధికార పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించిన కాంట్రాక్ట్ కార్మికుల, వేతనాలలో జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ మీకు ఓట్లు వేసి గెలిపించిన ఈ కార్మికులకు, ప్రజా భవన్ కు వచ్చి మద్దతు తెలిపి సహకారాన్ని అందించాలని జీతాలు పెంచే విధంగా చూడాలని లాభాలలో 20వేల రూపాయలు చెల్లించే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడి ఈ కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నారని అన్నారు. శుక్రవారం హైదరాబాదులో గుర్తింపు సంఘంతో జరుగుతున్న స్ట్రక్చర్ మీటింగ్లో కాంట్రాక్టు కార్మికులకు, లాభాల వాటా 20 వేలుపెంచి సింగరేణి ఇచ్చే విధంగా గుర్తింపు సంఘం జోక్యం చేసుకొని సింగరేణి అధికారులతో చర్చించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అబ్బాస్ తాళ్లూరి కృష్ణ కొత్తపల్లి రఘు పాల్గొన్నారు.

## యాజమాన్యం మొండివైఖరి కాలయాపనను నిరసిస్తూ స్ట్రక్చర్ సమావేశం బహిష్కరించిన ఏఐటీయూసీ

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :

యాజమాన్యం కార్మిక సంఘంతో వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ స్ట్రచర్ సమావేశాన్ని బహిష్కరించారు. ఈ మేరకు ఏఐటీయూసీ నాయకులుశుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, గత సంవత్సర కాలంగా రెండు సార్లు డైరెక్టర్ (పా)తో ఒకసారి సీ ఎం డి తో సమావేశం జరిగిన ఒప్పుకున్న అంశాలను కూడ సర్కులర్ ఇవ్వకుండా కాలయాపన చేయడం. స్వంతఇంటి పథకంపై కమిటీ వేసిన ఇంతవరకు ఒక సమావేశం జరుగ లేదు.దీనిపై 2009 వ సంవత్సర్సాలో స్వంత యింటి పథకంపై సర్కు లర్ ఇచ్చిన అనాడు కార్మికులు ఇష్టం పడలేదు. దాన్నే అమలు చేయండి అంటే కాలయాపన చేయడం వలన కార్మికవర్గం నష్టపోతున్నది. మెడికల్ బోర్డు విషయంలో 10 సంవత్సరాలనుండి కొనసాగిన ఆనాడు లేని ఏసీబీ బూచి చూపి బోర్డు ఆపడం యాజమాన్యం చేసిన తప్పు, దీన్ని గతంలో లాగా మెడికల్ బోర్డు పెట్టాలి. వాస్తవ లాబాలు ప్రకటించి అందులో 35శాతం వాటా ప్రకటించాలి. ఇన్కమ్ టాక్స్ విషయంలో కోల్ ఇండియా మాదిరిగా పెర్క్స్ పై రికవరీ చేసిన వాటిని రిఫండ్ చేయాలి అంటే సింగరేణి లో లాభాల్లో వాటా ఇస్తున్నాము కాబట్టి ఇవ్వలేము అంటున్నారు.ఇది కరెక్ట్ కాదు.ఎన్నడూ లేనివిధంగా ట్రాన్స్పర్ పాలసీ తెచ్చి కార్మిలను ఇబ్బంది పెట్టె కార్యక్రమం.దీన్ని మార్చమంటే దీనిపై ఇలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు..ఇప్పుడు ఈ పి ఆపరేటర్ల విషయంలో డి టు సీ సీ బి ఆపరేటర్లకు ఒప్పుకున్నా ఇంతవరకు సర్కులర్ ఇవ్వలేదు. కాలయాపన చేస్తున్నారు. డిస్మిస్ కార్మికులకు మరోకసారి అవకాశం ఇవ్వాలని కోరగా నాన్చివేసే ధోరణి కొనసాగిస్తున్నారు. దాన్ని పరిష్కరించాలి. అన్ని క్యాడర్ స్కీంలను





పరిష్కరిం చాలని డిమాండ్ చేయగా దానిపైకూడా కాలయాపన చేస్తున్నారు.మారుపేర్ల విషయం పైన యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశంలో అంగీకరించి అడ్వకేట్ జనరల్ నుండి అభిప్రాయం రావాలి అని కాలయాపన చేస్తున్నారు. 2018 నుండి పెండింగ్లో ఉన్న, తిరస్కరించిన డిపెండెంట్ ఎంప్లాయి మెంట్ 2024 సర్క్యులర్ ప్రకారం అందరికి ఇవ్వాలి.కాంట్రాక్టు వర్కర్స్ హై పవర్ వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేయాలనీ కోరగా నాన్చి వేసే ధోరణి చేస్తున్నారు. అర్హత కల్గిన ఓవర్మెన్ లకు ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేయగానే ఖాళీ లు లేవని తాత్సరం చేయడం వలన వాళ్ళ సీనియారిటీ దెబ్బ తింటున్నది.మైనింగ్ ట్రేడస్మెన్ ల సూటబుల్ జాబ్ విషయంలో యాజమాన్యం ఒప్పుకొని చాలా కాలం అయింది. దీనిపై యాజమాన్యం వైఖరి పట్ల తీవ్రంగా వ్యతిరేకస్తున్నాము..క్లరికల్ ఖాళీలు పూర్తిచేయడంలో పూర్తిగా వైఫల్యం. రెండు సంవత్సరాల అయిన ఇంతవరకు పరీక్షలు పెట్టక పోవడంవలన కొంతమంది కోర్ట్ కు వెళ్లడం జరిగింది.విషయంలో యాజమాన్యానికి నాయాపైసా నష్టం లేకున్నా దానిపై నిర్ణయం తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నది. పై కార్మికుల సమస్యల దృష్టిలో పెట్టుకొని ఈరోజ్ జరుగల్సిన స్ట్రక్చర్ మీటింగ్ బహిష్కరించడం జరిగింది.ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ నాయకులు సీతారామయ్య.. కొరిమి రాజ్ కుమార్,ప్రధాన కార్యదర్శి,మిరియాల రంగయ్య, సారయ్య వీరభద్రయ్య,సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య,సెక్రటరీ, రమేష్ పాల్గొన్నారు .

## టీ న్యూస్ రిపోర్టర్‌పై కేసు నమోదు

### - వైరా ఏసిపి ఎంఏ రెహమాన్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:

రైతులకు యూరియా ఇవ్వడం లేదని, రైతులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేసే యత్నం చేసిన ఖమ్మం టీ న్యూస్ విలేకరిపై కేసు నమోదు చేసినట్లు వైరా ఏసిపి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11వ తేదీన యూరియా బస్తాల కోసం కొణిజర్లలోని పీఏసీఎస్ కేంద్రానికి వచ్చి క్యూలో నిలబడి ఉన్న రైతులతో టీ న్యూస్ ఛానల్ కు చెందిన రిపోర్టర్ సాంబశివరావు అతని వీడియోగ్రాఫర్, మరో అసిస్టెంట్ ముగ్గురూ కలిసి ముఖాముఖి మాట్లాడుతూ...ప్రభుత్వం రైతులకు సరఫరా చేస్తున్న యూరియా అందరికీ సరిపడా ఉన్నా కూడా సక్రమంగా చేయడం లేదని, కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే ఇస్తున్నదని, బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికి ఇవ్వడం లేదని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేస్తామని వాయిస్ ఇవ్వండని..తనతో పాటు అక్కడ వున్న రైతులకు చెబుతూ.. రెచ్చగొట్టారని కొణిజర్ల గ్రామానికి చెందిన రైతు గంధం నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో క్రైం నెం. 259/2025 బీఎన్ఎస్ చట్టంలోని 151, 196, 353(2), రెడ్ విత్ 3(5), రెడ్ విత్ 62 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, విచారణ అనంతరం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వైరా ఏసిపి ఎంఏ రెహమాన్ తెలిపారు.

## రాజిరెడ్డికి ఘన సన్మానం

రుద్రంపూర్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:

తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డిని కొత్తగూడెం టీబీజీకేఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశానికి టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ ఆధ్వర్యంలో కార్పొరేట్ ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీకే 5 లో రాజేష్ జనరల్ అసిస్టెంట్‌కు మిర్యాల రాజిరెడ్డి





చేతుల మీదుగా కండువా కప్పించుకొని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో చేరడం జరిగింది. కె రాజేష్ ను అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా నియమించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పీవీకే 5 ఫిట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, శంకర్లు పాల్గొన్నారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## 24 ఏరియాలో అమ్మవారి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :



దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాల కోసం అమ్మవారి దుర్గాదేవి విగ్రహాన్ని నెలకొల్పే ప్రాంతమైన 24 ఏరియాలో శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. మొట్టమొదటిసారి 24 ఏరియాలో యువత స్థానిక పెద్దలు మహిళలు అందరి అభిప్రాయ సలహాలు సూచనల మేరకు ఈ ఏడాది దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు స్థానిక పెద్దలు తెలిపారు. ఈ మేరకు భూమి పూజ కార్యక్రమంలో పాల చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



## అహలే సున్నత్ జమాత్ ఆధ్వర్యంలో అన్నదానం..

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:

మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏ.యస్.జే. చైర్మన్ యం.ఏ.రజాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రటరీ మెతుకూరి ధర్మారావు పిసిసి సభ్యులు జెబి.శౌరి అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తు సర్వ మానవాళికి శాంతి సందేశం అందించిన మహమ్మద్ ప్రవక్త బాటలో అందరు నడిచి ప్రపంచ శాంతి వర్ధిల్లాలేలా కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ చైర్మన్ యంఏ. రజాక్, జిల్లా అధ్యక్షులు షేక్ కరీం ఖాద్రీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్, షేక్ యఖుబ్ ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్ ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ యూసఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ షమీ, అధికార ప్రతినిధి అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ పాషా, సెక్రటరీ జనరల్స్ మహబూబ్ ఖాద్రీ, అలీం ఉద్దీన్, రైల్వే ఇస్మాయిల్, జిల్లా కమిటీ సభ్యులు మదీన అక్తర్, షేక్ నయీమ్ ఫ్రీస్టీ, అస్లాం, ఏ.డ్యు.యస్. అధ్యక్షుడు అమీర్ ఖాద్రీ, కాంగ్రెస్, సిపిఐ, బిఆర్ఎస్ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పరిసరాల పరిశుభ్రతను పాటించండి



*కామేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :*

కామేపల్లి మండల పరిధిలోని సూర్య తండా,బద్రు తండాలలో శుక్రవారం వైద్య శిబిరం ను పిడిఎంఒ డాక్టర్ తనుషా ఆధ్వర్యంలో నిర్వహించారు.72 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.నలుగురు నుండి డెంగ్యూ,మలేరి యా పరీక్షల నిమిత్తం రక్త నమూనాలను సేకరించి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు పంపించారు.వర్షాకాలంలో వచ్చే అంటు వ్యాధులు,కీటక జనిత వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.సురక్షి తమైన మంచినీరు,వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై కూడా అవగాహ న కల్పించారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ కే.వెంకటేశ్వర్లు,సూపర్వైజర్ రాధాకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ జి.రాంబాబు,ఏఎన్ఎం లు రేణుక, చిన్ని,ఆశా కార్యకర్తలు భద్ర మ్మ,దస్మ,మమత తదితరులు పాల్గొన్నా రు.

## స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు



*కూసుమంచి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త) :*

73,74 రాజ్యాంగ సవరణ ద్వార సంపూర్ణ అధికారాలు పంచాయతీలకు కల్పించినా, వాటి అధికారాలు పూర్తిగా ఎమ్మెల్యేలు, బ్యూరోక్రసీ, ప్రభుత్వం చేతిలో ఉంచుకొని స్థానికి సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. గురువారం హైదరాబాద్ లో హోటల్ సంప్రదాయ నందు చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు, పొల్యూషన్ బోర్డు డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి అధ్యక్షన సమావేశం జరిగింది. స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్ర బంగారం పథకం పొందిన లొడిగ వెంకన్నయాదవ్ ను సంఘం ఘనంగా సత్కరించింది. ఈ సమావేశంలో చాంబర్ గౌరవ అధ్యక్షులు పుసులూరి నరేంద్ర, ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, లొడిగ వెంకన్న యాదవ్, సంఘం పెద్దలు పూసకూరి అశోక్ రావు పాల్గొని స్థానిక సంస్థలపై పలు అంశాలు చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళుటకు నిర్ణయించారు.

## ఆధిపత్య నియంతృత్వ భావ జాలాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు ఏచూరి

*కామేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :*

విద్యార్థి దశ నుంచి నియంతృత్వ ఆధిపత్య భావజాలాలకు వ్యతిరేకంగా పోరాడినయోధుడు సిపిఎం అఖిల భారత మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు,జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ అన్నారు.శుక్రవారం కామేపల్లి మండల సిపిఎం కార్యాలయం గుండా భిక్షమా రెడ్డి భవన్లో జరిగిన సిపిఎం అఖిల భారత మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సంద ర్భంగా సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు బాదావత్ శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు,జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ సమకాలీన రాజకీయాల్లో మార్క్సిస్టు మేధావిగా ప్రపంచ గుర్తింపు పొందిన నేత ఏచూరి అన్నారు.అట్టడుగు శ్రామిక వర్గాల ప్రతినిధిగా ప్రజా పోరాటాల్లో పార్ల మెంట్లోను బలమైన గొంతు వినిపించిన నేత ఏచూరి అన్నారు.భారతదేశం బహు ళ సవాళ్లు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ఏచూరి లాంటి దార్శనికుడు నేటి రాజకీయాల్లో అవసరం ఏదైనా ఉందని అన్నారు,భారత రాజ్యాంగం ప్రకారం స్వతంత్ర వ్యవస్థలుగా పని చేయాల్సిన ఎన్నికల కమిషన్ అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగి ఓట్లు తొలగించడం అక్రమ ఓట్లు చేర్పించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అభ్యాసం పాలు చేస్తున్నారని ఇది ప్రజా స్వామ్య వ్యవస్థ మనగడకు ప్రమాదం అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిళ్లకు లొంగి విదేశాల నుంచి సుంకం లేకుండా పత్తి దిగుమతి చేసుకోవడం వలన మన దేశ రైతులు ఆత్మహత్యల బారిన పడే అవకాశం ఉందని పత్తిపై సుంకం పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటమే ఏచూరి కి ఘన నివాళి అని ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు చింత నిప్పు చలపతిరావు, సిపిఎం మండల నాయకులు రాయల సత్యనారాయణ, సకినాల శ్రీనివాసరావు, అంజయ్య, వీరభద్రం,రామకృష్ణ, బావు సింగ్,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రను వక్రీకరిస్తున్న పాలకులు



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

స్వేచ్ఛ, స్వాతంత్రం, పోరాటం అంటే తెలియని, వీటితో సంబంధంలేని నాయకులునేడు పాలన చేస్తూ చరిత్రనే వక్రీకరిస్తున్నారని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య ఆవేదన వ్యక్తం చేసారు.శుక్రవారం మండలంలోని నందిపాడులో మండల కార్యదర్శి సోడెం ప్రసాద్‌పర్యవేక్షణలో మండల కార్యదర్శివర్గ సభ్యులు కారం సూరిబాబు అద్యక్షతన వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవ సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన పుల్లయ్య మాట్లాడుతు పోరాటం జరిగిన నేపథ్యం, సామాజికపరిస్థితులకు ప్రస్తుతం కేంద్ర పాలకులు, భాజపా నాయకులు చెప్పే వక్రీకరణచరిత్ర కు సంబంధం లేదని అన్నారు. 194651 మధ్య కాలంలో కమ్యూనిస్టులనాయకత్వంలో నాటి రాజరిక పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం అన్నారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మడకం నాగేశ్వరావు, మాడి నాగేశ్వరావు,చిచ్చోడి కన్నయ్య, కారం జోగారావు, మడకం రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమాల్లో పనిచేసే కార్మికులను పర్మినెంట్ చేయాలి



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని, పెండిరగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియుజిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. శుక్రవారం డైలీవేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా డైలీ వేజ్ కార్మికులు తమ విధులను బహిష్కరించి నిరవధికసమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ ఒకవైపు ధరలు రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ డైలీ వేజ్ కార్మికుల వేతనాలు పెంచకపోగాజీతాలు తగ్గించటం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని అన్నారు. డైలీ వేజ్‌కార్మికుల వేతన సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులు మంత్రులకువినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. దినసరికార్మికులకు పాత పద్ధతుల్లోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలుచెల్లించాలని, గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్



నాయకులు బత్తుల శ్రీను, లక్ష్మి, నాగమణి, అరుణ,నాగమణి, ఎల్లమ్మ, బుచ్చమ్మ, కుమారి, అనిత, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టిపిటిఎఫ్ మద్దతు:

మండల పరిధిలోని సున్నంబట్టి ఆశ్రమ పాఠశాలలో నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నడెలీవేజ్ కార్మికులకు టిపిటిఎఫ్ మద్దతు తెలిపింది. శుక్రవారం సమ్మెచేస్తున్న కార్మికులను పరామర్శించి ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్‌లనుపరిష్కరించి వారికి తగ్గించిన జీతాలను వెంటనే పెంచాలని కోరారు.




## సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ



*దమ్మపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి దమ్మపేట సిపిఎం పార్టీకార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏచూరిచిత్రపటానికి మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు మొరంపూడిశ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కమిటీ సభ్యులుపిల్లి నాయుడు అధ్యక్షతన జరిగిన సభలో సీనియర్ నాయకులు దొడ్డా లక్షి మ్మనారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి సనాతన బ్రాహ్మణ కుటుంబంలోజన్మించి ప్రపంచంలోనే మహత్తరమైన మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నమ్మి తనజీవితాంతం పేద ప్రజల కోసం, శ్రమజీవుల కోసం, దోపిడీ లేని సమాజం కోసంఎనలేని కృషి చేశారని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప మేథావి గా గుర్తింపు పొందారని, రాజకీయాల్లో అజాత శత్రువుగా అందరి మన్ననలు పొందారని అన్నారు.నిఖార్సైన నిబద్ధత కలిగిన గొప్ప మార్క్సిస్టు సిద్దాంత కర్తగా గుర్తింపుపొందిన మహానుభావుడని సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శిగా. మూడుపర్యాయాలు బాధ్యత లు నిర్వహించారని, రాజ్యసభ సభ్యులుగా చట్టసభల్లోశ్రమజీవుల సమస్యలు పరిష్కారం కోసం పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలోమండల కమిటీ సభ్యులు రావుల శోభన్ బాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



*దమ్మపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో కార్మికులుగా పనిచేస్తున్నవారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆధార్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటకేశవ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారంమండలంలోని పెద్ద గొల్లగూడెం గ్రామంలో కార్మికుల సమస్యలను ఆయన అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేశవ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగాచేస్తున్న కార్మికులకు కనీస భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరునెలలుగా జీతాలు లేకపోవడంతో వారి జీవన పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందిఅన్నారు. నిత్యం కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వడంలోప్రభుత్వం విఫలమైందన్నారు. తక్షణమే కార్మికులకు జీతాలను విడుదల చేయాలని, లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన వారికి మద్దతుఇచ్చి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి వెంకన్న, టి సుందరం, ఎన్‌వీరస్వామి, అప్పారావు. చంద్రం, ఆర్ ఈశ్వరి, రామలక్ష్మి, గోవిందమ్మ, లక్షీ మ్మదేవి తదితరులు పాల్గొన్నారు.

# విప్లవోద్యమ ధృవతార కా సీతారాం ఏచూరి

**.కొణిజర్ల సెప్టెంబర్ 12 ప్రభాత వార్త:** భారత దేశ విప్లవోద్యమ ధ్రువతార, ఆదర్శ కమ్యూనిస్ట్ యోధుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సభను మండల కేంద్రంలో కామ్రేడ్ సంక్రాంతి రామచంద్రయ్య భవన్లో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు కొప్పులు కృష్ణయ్య, నాయకుల బృందం పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు లు మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణించిన సంవత్సరకాలంలోనే ఆయన లేని లోటు సిపిఐ(ఎం) పార్టీకి, ఈ దేశానికి సుస్పష్టంగా కనబడటం బాధాకరం. మనదేశంలో ఎన్నో త్యాగాలతో, జీవితానుభవముతో సాధించుకున్న లౌకిక భావన ఒమ్ము కావడాన్ని సహించడం అనేది మన దేశ చరిత్రకు గొడ్డలి పెట్టు కావడమే కాక దేశ సమైక్యతకు విఘాథం సృష్టించడమేనని ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా, లౌకిక విలువలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన తక్షణ భాద్యత భారత పౌరులుముగా మనందరి మీద ఉన్నదని, అటువంటి సోషలిజం కోసం జరిగే పోరాటంలో



లౌకిక విలువలను కాపాడుకోవడం ఒక ముఖ్య భాగం అని నమ్మి జీవితకాలం సమసమాజ ప్రగతి కోసం కృషి చేసిన ఆదర్శ కమ్యూనిస్ట్ యోధుడు, విప్లవోద్యమ ధ్రువతార కామ్రేడ్ సీతారాం ఏచూరి కృషిని భావి తరాలు ముందుకు కొనసాగించాలని పిలుపునిచ్చారు. మన దేశంలో గత ముప్పై సంవత్సరాలకు పైగా రెండు భారతదేశలుగా విభజింపబడుతుందని ఒకటి సంపన్నవంతమైన భారతదేశం.. కాగా మరొకటి దారిద్ర్య రేఖకు అట్టడుగులో నెట్టబడి రోజుకు పాతిక ముప్పై రూపాయలు కూడా ఖర్చు చేయలేనటువంటి దుస్థితిలో ఉన్నటువంటి పేద ప్రజలతో కూడుకున్నటువంటి భారతదేశములుగా కొనసాగుతూ ఉండడం దుర్భరం. ఒక వైపు సంపద పోగు పడుతున్నా, కూడా అసమానతలు పోగుపడుతుండడంతో నిరంతరం ఆందోళన చెందినటువంటి వ్యక్తి కామ్రేడ్ సీతారాం. అంతేకాదు ఈ దేశంలో మతోన్మాదులు ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రమాదాన్ని తీవ్రతని మొట్టమొదట గుర్తించినటువంటి వ్యక్తి కామ్రేడ్ సీతారాం. మతోన్మాదం రాజకీయాల పట్ల మన దేశం జాగ్రత్తగా ఉండాలని నిరంతరం చెప్తూ ఉండేవారని, అదే తర్కం నేడు చూస్తున్నాం, మతోన్మాద ప్రమాదం ఈ దేశంలో ఏ విధంగా విస్తరించిందో రాజ్యాంగ సంస్థలని రాజ్యాంగ విలువలని ఆర్ఎస్ఎస్, బిజెపి లు తుంగలో తొక్కి తొండాట ఆడుతొందని, దీనిని ప్రజలు గమనిస్తున్నారు. అంతేకాదు ప్రజల వద్ద నుంచి జీఎస్టి రూపంలో పెద్ద ఎత్తున పన్నులు వసూలు చేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని. జాతి సంపదను ఈ దేశంలో కార్పొరేట్ సంస్థలు దివాలా తీస్తే వారి బ్యాంకు అప్పులను ప్రభుత్వం చెల్లిస్తుందని, ఈ దేశ సంపదను పెంచేది ఒకరు, అనుభవించేది మరొకర ని, కార్మికులను కర్షకులను వారి ప్రయోజనాలను కాలరాశి, మతోన్మాద ప్రభుత్వంలా వ్యవహరిస్తుందని. రాబోయే రోజుల్లో ఇటువంటి మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ లను తిప్పికొట్టే దాని కొరకు మనం కొనసాగించేటటువంటి పోరాటమే కామ్రేడ్ సీతారాం ఎచూరికి ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మోతూ్కరు వెంకటేశ్వరరావు, లింగాల చిన్నదానయ్య తేజోతి సీతారాములు, తాతా వెంకయ్య, పురం నరేష్, పుప్పాల రమేష్, షేక్ సైదా, మర్రి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు కోసం గ్రామాల్లో పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీజ

**వైరా రూరల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీ కి డంపింగ్ యార్డు స్థలం కోసం 8 ఏళ్లుగా అన్వేషిస్తున్నారు మున్సిపాలిటీ గ్రామాల్లో కాక వైరా రూరల్ మండల గ్రామాలలో ఎక్కడ ప్రభుత్వ భూమి ఉంటే అక్కడే డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని అధికారులు ఆరాట పడుతున్నా అది కార్యాచరణ దాల్చడం లేదు. తాజాగా శుక్రవారం అదనపు కలెక్టర్ శ్రీజ ఆద్వర్యం లో తాసీల్దార్ కె వి శ్రీనివాసరావు ముసలిమడుగు గ్రామం లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు ఆ భూమిని డంపింగ్ యార్డు కోసం కేటాయించినా వైరా పట్టణానికి ఆ స్థలం సుమారు 7 కి మీ దూరం ఉంటుంది అక్కడికి వెళ్లేందుకు కొంత దూరం రోడ్డు సౌకర్యం కూడా లేదు ఆ భూమి లో కొంత భాగం లో గిరిజన ఆశ్రమ పాఠశాల నిర్మించి నిర్వహించ బడుతుంది పాఠశాల నడుస్తున్నా పాఠశాల వరకైనా సి సి రోడ్డు వేయలేక పోయారు ఇప్పటికే మండలం లోని గరికపాడు, కొండకుడిమ, తల్లాడ మండల పరిధిలోని కొడవటిమెట్ట (రెడ్డిగూడెం) లో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించి చెత్త వాహనాలను పంపించగా అన్ని గ్రామాలలో ప్రజల నుండి వ్యతిరేకత రావడం తో ఆయా గ్రామాల లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ల జోలికి వెళ్ళలేదు ఇప్పుడు తాజాగా ముసలిమడుగు గ్రామం లో ఉన్న ప్రభుత్వ భూమిని అధికారులు పరిశీలించారు మునిసిపాలిటీ పరిధిలోని గ్రామాలలో ఏదైనా



ప్రభుత్వ భూమి ఉన్నదా అనే విషయాన్ని పరిశీలించ లేదని తెలుస్తుంది. ఏదేమైనా వైరా మున్సిపాలిటీ చెత్తను గ్రామాలలో ప్రజలు భరించేందుకు అంగీకరించటం లేదు సర్వే బృందం తో వెళ్ళిన అధికారులు ముసలిమడుగు గ్రామం లోని స్థలాన్ని ఫైనల్ చేస్తుందా లేదా వేచిచూడాలి..

# యూరియా అందించకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం

**!వైరా సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** వైరా సొసైటీకి యూరియా సరఫరా తగినంతగా లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు ఆగస్టు నెలలో 13,14,16 తేదీల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు ఆధార్ కార్డు జిరాక్స్ లు యూరియా కోసం సీరియల్ లో పెట్టి నెల రోజులు అవుతున్న యూరియా తమకు అందలేదని రైతులు ఆందోళన చేశారు, వైరా కేంద్రం తోపాటు మరో ఏడు కేంద్రాల్లో యూరియా సరఫరా కేంద్రాలు ఏర్పాటు చేసిన సకాలంలో రైతులకు యూరియా అందడం లేదు వైరా లో నెల రోజుల యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతులు ఈ రోజు వైరా యూరియా పంపిణీ కేంద్రంలో పెద్ద సంఖ్యలో రైతులు తమకు యూరియా అందడం లేదని వరి తరుణం దాటి పోతుంది అని నిరసన తెలిపారు. ఇప్పటి వరకు ఆగస్టు 14 తరువాత ఆగస్టు చివరి లో యూరియా సరఫరా చేసి తిరిగి సెప్టెంబర్ 12 ఇంత ఆలస్యంగా రైతులకు యూరియా సరఫరా చేయడం వల్ల రైతులు అసహనం వ్యక్తం చేశారు, అది కేవలం 445 యూరియా బస్తాలు పంపిణీ కి అందుబాటులో ఉండటం తో రైతులు ఒకసారి గా నెల రోజుల నుంచి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నాం నేటి కి సమస్య తీరడం లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు, తెలంగాణ



రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి వినతి పత్రం అందజేశారు. డివిజన్ వ్యవసాయ అధికారి కరుణ, మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజ ఖాన్ వైరా పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ పి రామారావు యూరియా పంపిణీ కేంద్రం వద్ద కు చెరుకుని ఇప్పటి వరకు సీరియల్ లో ఉన్న రైతులందరికీ రెండు రోజుల్లో యూరియా అందిస్తామని హామీ ఇచ్చారు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో జిల్లాలో నే ఎక్కువగా వరి సాగు అవుతుంది అని యూరియా అవసర సమయం వచ్చింది అని పంట దిగుబడి తగ్గింది అనే భయంతో రైతులు యూరియా కోసం తాపత్రయం పడుతున్నారు అని అన్నారు, మరికొన్ని రోజులు గడిస్తే వరి పంట లో యూరియా వినియోగం చేసిన ఫలితం ఉండే అవకాశం లేదు అని వెంటనే యూరియా సరఫరా పెంచాలి అని డిమాండ్ చేశారు. రెండు రోజుల వ్యవధిలో మండల రైతాంగం కు సరిపోయే యూరియా అందించకపోతే పెద్ద ఎత్తున రైతులు పోరాటం చేస్తారని హెచ్చరించారు. జిల్లా లో పెండింగ్ లో ఉన్న 63 కోట్ల రూపాయల వరి సన్న ధాన్యం బోనస్ రైతుల బ్యాంకు ఖాతాలకు వెంటనే జమ చేయాలని కోరారు, ఇటవీల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలి అని, పెసలు కొనుగోలు కోసం మార్క్ ఫెడ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ, మండల అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, మేడా శరబంధి, కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యనమద్ది రామకృష్ణ, పైడిపల్లి సాంబశివరావు, పారుపల్లి కృష్ణారావు, సంక్రాంతి నర్సయ్య సంక్రాంతి పురుషోత్తం, వడ్లమూడి మధు, తోట నాగేశ్వం రావు, పల్లె బోయిన కృష్ణ, కామినేని రవి, దురుశెట్టి కృష్ణ, మాడపాటి మల్లిఖార్జున్, బాబు, వెంపటి రాజా, పాసంగులపాటి చలపతిరావు, కొత్తా సీతారామయ్య, పారుపల్లి శ్రీనాథ్, సామినేని గోవిందరావు, కొంగర సుధాకర్, సొస్తటి డైరెక్టర్ శ్రీను, సందీప్ తదితరులు పాల్గొన్నారు




## నమ్మిన సిద్ధాంతాలకు జీవితకాలం పని చేసిన వ్యక్తి ఏచూరి



**కారేపల్లి; సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** తాను నమ్మిన సిద్ధాంతాలకు అంకితమై జీవితకాలం పనిచేసిన వ్యక్తిభారతీయత అనే భావనకు నిజమైన ప్రతిరూపం సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు కొనియాడారు. కారేపల్లిలో శుక్రవారం ఏచూరి ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబోయిన మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం అయినా భారతీయతను కాపాడుటకై తన జీవితకాలమంతటిని అంకితం చేసిన సీతారాం ఏచూరి బాటలో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. అలాంటి భావనకు ప్రతిరూపమైన భారత రాజ్యాంగాన్ని మార్చాలని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆ ప్రయత్నాన్ని గత ఎన్నికల్లో ఇండియా కూటమిని నిర్మించడం ద్వారా సీతారాం ఏచూరి అడ్డుకున్నారన్నారు. దానిలో భాగంగానే 400 సీట్లు వస్తాయని విర్రవీగిన పాలకపక్షం గతం కంటే సీట్లు తగ్గిపోయాయని ఇతరుల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని నిలుపుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. అయినప్పటికీ అనేక అక్రమాలకు పాల్పడి గెలిచిన సీట్లు కూడా సాధించిందని విమర్శించారు. ఆ గెలుపుకు కారణం ఓట్ల చోరీ అని ఆధారాలతో సహా బయటపెట్టిన ఎన్నికల కమిషన్ ను ఉపయోగించుకొని తప్పించుకో చూస్తున్నదని తెలిపారు. ఎన్నికల్లో గెలుపు కోసమే బీహార్ లో ఎస్ ఐ ఆర్ తీసుకొచ్చి దశాబ్దాలుగా ఓట్లు వేస్తున్న వారిని అనర్హులుగా ప్రకటిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి కీలక తరుణంలో సీతారాం ఏచూరి వంటి ఆలోచనపరుడు లేకపోవడం భారత రాజకీయాల్లో ఆ లోటు కొట్ట వచ్చినట్టు కనిపిస్తున్నదని తెలిపారు. ఓట్ల చోరీ అనే అంశం నుంచి బయటపడటానికి జీఎస్టీలో స్లాబులు తగ్గించి దీపావళి వరకు ధరలు తగ్గిస్తామని నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. డోనాల్డ్ ట్రంప్ మోడీ నా ఫ్రెండ్ అని చెప్పుకుంటూ భారతదేశంపై 50!! సుంకాలు విధించి భవిష్యత్తులో వాటిని 100!! చేస్తామని చెబుతున్న ప్రధాని నోరు మెదపక పోవడం విడ్డూరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్య పరిచి పోరాడటమే సీతారాం ఏచూరి ఆశయాలను సాధించుటమని అందుకు అందరూ సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఏచూరి చిత్రపటానికి తలారి దేవ ప్రకాష్ పూలమాల వేయగా కే నరేంద్ర వజ్జ రామారావు, ముక్కా సీతారాములు, ఆరేల్లి శ్రీరాములు, సైదులు, సంపత్, ఎంకన్న, బాబు, రాములు, ఉపేందర్ పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సబ్స్టేషన్కు మరమ్మత్తులు

**కారేపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ వద్ద సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా కొన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏ ఈ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కారేపల్లి క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం మాట్లాడుతూ33 బై 11 కెవి కారేపల్లి టౌన్, విశ్వనాథపల్లి ఫీడర్, కారేపల్లి రూరల్ ఫీడర్ గాంధీనగర్ ఫీడర్ కు సంబంధించిన గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. పైన తెలిపిన ఫీడర్లో గల గ్రామాల విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కామేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** పొన్నెకల్లు సబ్ స్టేష న్ పరిధిలోని పొన్నెకల్లు టౌన్ ఫీడర్, పొన్నెకల్లు లిఫ్ట్ ఫీడర్, బుడిదంపాడు ఫీడర్, పుల్లూరు ఫీడర్, విఆర్ బంజర ఫీడర్ లకు పొన్నేకల్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, వ్యవసాయ మోటార్లకు, ఇండ్లకు రెండవ శనివారం కరెంటు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు కొత్త లింగాల ట్రాన్స్ కో ఏఈ ఎన్. శ్రీనివా సులు శుక్రవారం తెలిపారు. ఉదయం 9గంటల నుండి 11 గంటల వరకు 33 కేవీ ఎస్ ఎస్ పొన్నేకల్ మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నందున కరెంటు సరఫరా ఉండదని తెలిపారు. ఈ విష యాన్ని విద్యుత్ వినియోగదారులు, ప్రజ లు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ మోటివేషన్ క్లాసు అద్భుతం...

- నియోజకవర్గ చరిత్రలో ప్రధమం...
- విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండాలి...
- తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలి...
- ప్రభుత్వం, ఆశా సంస్థ, ప్రతి బిడ్డకు అండగా ఉంటుంది
- ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ సమావేశంలో ఎమ్మెల్యే..

*సత్తుపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :*





తమ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించడానికి మారుమూల పల్లెల నుంచి తల్లిదండ్రులు రిక్షా తొక్కి, ఆటో నడిపి, కూలీ నాలి చేసుకొని పడరాని కష్టాలు పడి లక్షలాది రూపాయలు ఖర్చు చేసి తాము పడ్డ కష్టాలు పడకూడదని ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్న తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని అప్పుడే తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనంద భాష్పాలు వెళ్ళు ఇరుస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఓ తల్లిలాగా విద్యార్థినీ విద్యార్థులకు ఉపోద్ఘాతం ఇచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గం లో జూనియర్, డిగ్రీ, జూనియర్ నర్సింగ్, ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులని సమావేశపరిచి వారి భవిష్యత్తు మంచి మార్గంలో నడుస్తూ ఉన్నత చదువులుచదవాలని ఆశా స్వచ్ఛంద సంస్థ, ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ టీం తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గొప్ప మోటివేషన్ క్లాస్ నిర్వహించడం చరిత్రలో ఇదే ప్రధమణి విద్యాసంస్థల యాజమాన్యాలు పేర్కొనటం విశేషం.సత్తుపల్లి పట్టణం లో అన్ని ప్రైవేట్ జూనియర్ కాలేజీ ల అన్ని ప్రైవేట్ డిగ్రీ కాలేజీ ల స్టూడెంట్స్ ప్రైవేట్ నర్సింగ్ కాలేజీ ల స్టూడెంట్స్ తో ఇన్ స్పైర్ ఇగ్ నైట్ మోటివేషన్ క్లాస్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయిదయానందు ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు హాజరై విద్యార్థినీ విద్యార్థులకు ఆలోచనాత్మకమైనటువంటి భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా చక్కటి సందేశాన్ని ఇచ్చారు. అన్ని ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు ప్రైవేట్ జూనియర్ కళాశాల లతో కలిసి 1500 స్టూడెంట్స్ తో నిర్వహించిన మోటివేషనల్ స్పీచ్ క్లాస్సెస్ కు అనూహ్య స్పందన కల్పించింది. విద్యార్థిని, విద్యార్థులకు చదువు, అమ్మ, నాన్న, జీవిత నడవడిక గురించి ఈ మోటివేషన్ క్లాస్ తో మా కుటుంబ కష్టాలు, మా తల్లి తండ్రులు గొప్ప తనం, చదువు ఎంత గొప్పదో అని నేర్చుకున్నాము అని స్వయంగా విద్యార్థిని లు తెలుపుతూ భవిష్యత్ లో ఎంతో మంచిగా చదువుకొని ఉన్నత స్థితి లో ఉంటాము అని పాఠశాల ఉపాధ్యాయులకు, ఎమ్మెల్యే దంపతులకు హామీ ఇచ్చారు. చదువుకునే ప్రతి బిడ్డ కు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా స్వచ్ఛంద సంస్థ తరుపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయి అని ఎమ్మెల్యే దంపతులు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. అనంతరం దాదాపు 1500 మందికి ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే దంపతులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి,ఏసీపీ అనిశెట్టి రఘు, మున్సిపల్ కమీషనర్ కొండ్ర నరసింహ, పట్టణ అధ్యక్షుడు గాది చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, పింగళి శామ్యూల్, మానుకోట ప్రసాద్, ప్రైవేట్ డిగ్రీ కాలేజీ, జూనియర్ కళాశాల, నర్సింగ్ కళాశాలల ప్రిన్సి ఫాల్స్ లింగారెడ్డి, కే మధుసూదన్ రావు, ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రిన్సిఫాల్స్ స్టాఫ్ మోటివేషన్ క్లాస్ టీమ్ సుధాకర్, రంజిత్ టీమ్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు..

# రైతుల సర్వీస్ రోడ్డుకు మట్టా దయానంద్ మద్దతు

*పెనుబల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని కొత్త కారాయి గూడెం, పాత కారాయి గూడెం వద్ద గల గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద రైతు సోదరులకు రోడ్డు కు ఇరువైపులా సర్వీస్ రోడ్డు అందించాలని గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద ధర్నా చేస్తున్న సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అక్కడకు చేరుకొని రైతుల సర్వీస్ రోడ్డు కు రైతుల తరుపున మద్దతు తెలిపారు. రైతుల పలు సమస్యలు తెలుసుకున్న డాక్టర్ మట్టు దయానంద్ అందుబాటులో వున్న గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులతో రైతులు సమస్యలు గురించి మాట్లాడటం జరిగింది. రోడ్డుకు ఇరువైపుల సర్వీస్ రోడ్లు కావాలని రైతులు తెలియజేయగా ఈ సమస్యను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి,



రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలియజేసి రైతు సోదరులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల రైతు సోదరులు, గ్రీన్ ఫీల్డ్ హైవే కు భూములు అందించిన రైతులు, పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# పెనుబల్లిలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి

*పెనుబల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :*

సిపిఎం అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సీతారాం ప్రధమ వర్ధంతిని పెనుబల్లి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం సిపిఎం, సిఐటియు, మండల కమిటీల ఆధ్వర్యంలో పెనుబల్లి మండల కేంద్రం వి. ఎం. బంజర్ సెంటర్ నందు ఏచూరి చిత్రపటానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం మండల కమిటీ సభ్యుడు తడికమళ్ళ చిరంజీవి అధ్యక్షతన జరిగిన సభలో విఠల్ రావు మాట్లాడుతూ కార్మిక వర్గం, పేద రైతుల కోసం, విద్యార్థి ఉద్యమ నాయకుడిగా, చట్టాల రూపకల్పంలో తన మార్కు వేసుకున్న కామ్రేడ్



సీతారాం ఏచూరి కి ఘనమైన నివాళులు అర్పించడం అంటే పేద ప్రజలు సమస్యల పైన పోరాటాలు చేయటమే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నల్లమల్ల అరుణ ప్రతాప్, చలమాల నరసింహారావు, భుక్యా ప్రసాద్, చిట్టి మోదుల కృష్ణ, సిఐటియు నాయకులు మిద్దే స్వామి, అంబోజు బుడ్డియ్య, మల్లెల వెంకటేశ్వరరావు, తేజావత్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై కళాజాత

*కల్లూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ కళా ప్రదర్శన శుక్రవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో ఎయిడ్స ఎలా వస్తుంది ,రాకుండా ఉండేందుకు జాగ్రత్తల పై తమ కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో అర్థమయ్యే విధంగా వివరించారు. కండోమ్స్ యొక్క ప్రాధాన్యత, సుఖ వ్యాధుల గురించి ఐసిటిసి సేవలు మందుల వివరాలు వినియోగం, ఏ ఆర్ టి సి సేవలు గర్భిణీలు భార్యాభర్తలు హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా కళాజాతలో ప్రజలను కోరారు. పుట్టబోయే బిడ్డ హెచ్ఐవి లేకుండా కాపాడాలని మరియు 10 97 టోల్ ఫ్రీ నెంబర్ గురించి అన్ని అంశాలపై అవగాహన, ఆటపాటల ద్వారా వివరించడం జరిగింది. చెన్నూరు ప్రధాన సెంటర్లో నిర్వహించిన ఈ కళాజాత పలువురు ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు ప్రేమకుమారి, వెంకటేశ్వర్లు, ప్రసాదు, చంద్రమోహన్ ,మధు బి తదితరులు పాల్గొన్నారు.




# కౌలు రైతులకు పాస్ పుస్తకాలతో సంబంధం లేకుండా యూరియా పంపిణీ చేయాలి

*పెనుబల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :*



ఏజెన్సీలో కౌలు రైతులకు పాస్ పుస్తకాలతో సంబంధం లేకుండా యూరియా పంపిణీ చేయాలని, వరి పొట్ట దశ పూర్తి కావస్తున్న తరుణంలో వెంటనే యూరియా అందించి, రైతులను ఆదుకోవాలని పెనుబల్లి మండల రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులు సాగు చేస్తున్న వరి వంటి తరుణంలో యూరియాతోనే దిగుబడి సాధ్యమని తగినన్ని యూరియా సరఫరా చేయకపోతే పంట దిగుబడి రైతులు తీవ్రపోతారన్నారు. ఏజెన్సీలోని రైతుల పాస్ పుస్తకాలతో సంబంధం లేకుండా యూరియాని పంపిణీ చేయాలని సిఐటియు జిల్లా నాయకులు చలమాల విఠల్ రావు అన్నారు. తహశీల్దార్ నారాయణమూర్తికి పంపిణీచేయాలని మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు రావుల రాజబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గాయం తిరుపతిరావు, తడికమళ్ళ చిరంజీవి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చిట్టి మొదలు కృష్ణయ్య, నల్లమల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి....

- సిపిఐ ఆధ్వర్యంలో ప్రదర్శన...

*సత్తుపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :*



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ద్వారకాపురి కాలనీలో ప్రభుత్వ భూములలోగుడిసెలరేకుల షెడ్లు వేసుకొని నివాసం ఉంటున్న వారికి పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. 33 కెవి లైన్ ఇళ్ల మధ్య నుంచి పోతుందని అట్టి విద్యుత్ తీగలు ప్రమాదపరితంగా ఉన్నాయని వాటిని తీసివేయాలని కోరుతూ సిపిఐ ద్వారకాపురి కాలనీ శాఖ ఆధ్వర్యంలో బాధితులతో శుక్రవారం ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో పున్నం సత్యనారాయణకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయం ముందు జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని కాలువపక్కన పేదల నివాసం ఉన్నారని అటు పేదలకు ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో వారికి పట్టా ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 33 కెవి లైన్లు విద్యుత్ వైర్లు ఇల్లు దగ్గర నుండి పోతున్నాయని మీద నుంచి పోతున్నాయని వీటి వల్ల ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని అట్టి విద్యుత్ వైర్లను సరిచేసి కొంతమందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన విద్యుత్ వైర్ల వల్ల కట్టకుండా ఆపడం జరిగిందని వాటిని వెంటనే సరిచేసి పేదలకు ఇల్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని తాసిల్దార్ కి ఇచ్చిన వినతిపత్రంలో పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సత్తుపల్లి టౌన్ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య టౌన్ కమిటీ సభ్యులు ద్వారకాపురి కాలనీ శాఖ కార్యదర్శి ఎర్ర రజాల రాజశేఖర్ కమిటీ అధ్యక్షులు సీమోను ఖాసింహాలు రమేష్ మంద నాగరాజు సత్యవతి సీతమ్మ పరగడుపు నాగమణి సారమ్మ పవన్ ప్రశాంత్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవన గతిని మార్చిన సాయుధ పోరాటం

## సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులలో మార్పు

*వేదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త*

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తెలంగాణ జీవన గతిని మార్చిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. నిజాం రక్కసి పాలన అంతం కోసం జరిగిన పోరాటంలో నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం యం. వెంకటాయపాలెంలో సాయుధ పోరాట వార్షికోత్సవ సభ నిర్వహించారు. అమరవీరుల స్మారక స్థూపం వద్ద సిపిఐ పతాకాన్ని రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మహ్మద్ మోలానా ఆవిష్కరించారు. అమరులు గంగవరపు శ్రీనివాసరావు, గంగవరపు విజయ్కుమార్ విగ్రహాలకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, అమరుల స్తూపం వద్ద సిపిఐ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిద్దినేని కర్ణకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ పల్లెల్లో ప్రజలు



దుర్భరంగా జీవించే వారని జమీందార్లు, జాగీర్దార్ల పాలనలో ప్రజలను బానిసలుగా చూసేవారన్నారు. ప్రజల మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేది కాదని హేమంతరావు తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ స్వతంత్ర రాజ్యాంగ ప్రకటించుకున్న తర్వాత రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దం మోహీనుద్దీన్ 1947 సెప్టెంబర్ 11న సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని హేమంతరావు తెలిపారు. సాయుధ పోరాటంలో సామాన్యులు సాయుధులై పోరాడారన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన ఈ పోరాటంలో తెలంగాణ ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తెచ్చిందని హేమంతరావు తెలిపారు. అధికారంలో లేనప్పుడు తెలంగాణ విలీనాన్ని అధికారికంగా నిర్వహిస్తామంటూనే అధికారంలోకి రాగానే



మరిచిపోయి మాట మారుస్తున్నారని తెలిపారు. నాటి సాయుధ పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేసేందుకు వారోత్స వాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, మిడికంటి చిన వెంకటరెడ్డి, పుచ్చకాయల కమలాకర్, జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య, ఉన్నం రంగారావు, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులులింగా వెంకటనారాయణ, పాసంగుల చంద్రావు, పగిళ్ల వీరభద్రం, బానోతు రామ్మూర్తి, బండి మాధవరావు, బత్తినేని సీతారాములు, మెట్ల యాదయ్య, యన్నం భాస్కర్, రామ్మూర్తి, బండి ఉపేందర్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియాను వెంటనే సరఫరా చేయాలి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

రైతులకు అవసరమైన యూరియాను సరిపడా వెంటనే సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తొలుత స్థానిక సిపియం కార్యాలయం నుండి వారు ప్రదర్శనగా బయలుదేరి పొట్టి శ్రీరాములు సెంటర్ మీదుగా నినాదాలు చేసుకుంటూ తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. మండల తహసీల్దార్ కార్యాలయం ముందు వారు ధర్నా ఆందోళన నిర్వహించారు. అనంతరం మండల తహసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లుకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు వరి సాగు చేసి రెండు నెలలు గడుస్తున్న నేటికీ సరిపడా యూరియాను అందించకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. మండల వ్యాప్తంగా సుమారు 30 వేల ఎకరాలలో రైతులు వరి సాగు




చేస్తున్నారని, ఎకరానికి కనీసం రెండు నుండి మూడు కట్టల యూరియా అవసరం ఉండగా ప్రభుత్వం ఇస్తున్న ఒక కట్ట యూరియా ఏ మేరకు సరిపోతుందని ఆయన ప్రశ్నించారు. అది కూడా రైతులందరికీ అందలేదన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు రాని రైతులకు యూరియా ఇవ్వటం లేదని వారి పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. వరి పైరుకు సకాలంలో అవసరమైన యూరియాను అందించకపోతే పంటలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు మాత్రం ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు రెండు వేల మెట్రిక్ టన్నుల పై చిలుకు యూరియాను ఇప్పటికే పంపిణీ చేశామని, మరో ఎనిమిది వందల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందని చెబుతున్నారన్నారు. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు ప్రభుత్వ వైఫల్యం సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో విత్తనాలు, ఎరువులు సకాలంలో అందక దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయన్నారు. అరకొరగా పండిన పంట ఉత్పత్తులకు సైతం సరైన గిట్టుబాటు ధరలన్నా కల్పించడం లేదన్నారు. దీంతో పండిన పంట పెట్టుబడులకు సరిపోక ప్రతి ఏటా అన్నదాత అనివార్యంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు అవసరమైన యూరియాను సరిపడా అందించాలని, ప్రస్తుత వర్షాలకు దెబ్బతిన్న పత్తి, ఇతర పంటలకు తగిన నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నేలకొండపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నరసింహారావు, నాయకులు నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, మారుతి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, ఎరదేశి నరసింహారావు, గుగులోతు వీరు నాయక్, ఏలూరి రామారావు, యలమద్ది లెనిన్, మంకెనపల్లి నరసింహారావు, గడిపూడి వెంకటేశ్వర్లు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ అభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయం

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారుశుక్రవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సర్వసభ్య సమావేశం చైర్మన్ వెన్నపూసల సీతారాములు అధ్యక్షతన జరిగింది. గత మూడు నెలల ఆదాయ, వ్యయాల వివరాలను వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి అజ్మీర పంతులు చదివి వినిపించారు. అనంతరం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ మార్కెట్ కమిటీలో ఉన్న వే బ్రిడ్జిని రైతులు అంప్పదరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలు సెంటర్లను రైతులు వినియోగించుకుని మంత్రి పొంగులేటికి మంచి పేరు తేవాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా ఉత్తమ అధికారులుగా అవార్డులు, పురస్కారాలు అందుకున్న స్థానిక ఎంపీడీవో యం.యర్రయ్య, ఎంఈఓ బి.చలపతిరావు, మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డు వేముల శ్రీనివాసరావులను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఇతర పాలకవర్గ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో



కూసుమంచి వ్యవసాయ శాఖ ఎ.డిప సతీష్, మండల ఏవో రాధ, కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, పాలకవర్గ డైరెక్టర్లు మీసా నాగేశ్వరరావు, సూరేపల్లి రవి, చిట్టూరి అచ్చయ్య, భూక్య సత్యనారాయణ, మొక్క ఉపేందర్ ,బానోత్ నాయక్, కంచర్ల సుధీర్ రెడ్డి, సత్యనారాయణ, తిప్పాని సరోజినీ, బానోత్ సైదా నాయక్, ఓరుగంటి కిరణ్ కుమార్ , బోనగిరి సాయి రాజేష్, పాల్గొన్నారు.




## దెబ్బతిన్న సాగర్ కాలువల మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బతిన్న సాగర్ కాలువ కట్టల మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ కమిటీ ఆధ్వర్యంలో కొత్త కొత్తూరు గ్రామ సమీపంలోని సాగర్ కాలువ పై గల బుద్దారం మేజర్ దగ్గర వరద తాకిడికి తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాన్ని నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకుల బృందం పరిశీలించింది. దీని వలన ఈ కాలువపై నిత్యం పొలం పనులకు వెళ్లి వచ్చే రైతుల ఇబ్బందులను వారు అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుండి వారు నేలకొండపల్లి ఎన్.ఎస్.పి సబ్ డివిజన్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ప్రదర్శనగా తరలి వచ్చారు. అనంతరం స్థానిక ఎన్.ఎస్.పి సబ్ డివిజన్ కార్యాలయం ముందు వారు ధర్నా ఆందోళన నిర్వహించారు. ఆ తర్వాత ఎన్.ఎస్.పి సబ్ డివిజన్ కార్యాలయం ఏఈకి వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరవు, ఉపాధ్యక్షుడు కొండా హర్షవర్ధన్, మండల ప్రచారం కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు కళ్యాణం నాగేశ్వరరావు, మండల బిజేపి నాయకులు కందరబోయిన గోపి, వేణుబాబు, వెంకటేశ్వర్లు, లక్ష్మి మ్నారాయణ, రమేష్, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి మతోన్మాద విధానాలను తిప్పి కొట్టడమే ఏచూరికి ఇచ్చే ఘనమైన నివాళి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పి కొట్టడమే సిపియం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి సీతారాం ఏచూరికి ఇచ్చే ఘనమైన నివాళి అని సిపియం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు వెల్లడించారు. శుక్రవారం సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని మండల సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కేంద్రంలో బిజేపి అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు అడ్డుకట్ట వేయడంలో సీతారాం ఏచూరి విశేషమైన కృషి చేశారన్నారు. బిజేపి మతోన్మాదాన్ని ఎదుర్కోవడంతో పాటు భారత రాజ్యాంగాన్ని, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడేందుకు లౌకిక పార్టీలను ప్రజలను ఐక్యం చేయడంలో ఏచూరి చేసిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. నేడు ఏచూరి లేకపోవడం సిపియం పార్టీ అభివృద్ధికి, జాతీయ రాజకీయాలకు తీరని లోటన్నారు. సీతారాం ఏచూరి ఆశయ సాధనలో భాగంగా ప్రతి కార్యకర్త ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం అధ్యయనం చేయాలని, సైదాంతిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ డివిజన్ నాయకులు రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, మారుతి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, దండా సూర్యనారాయణ, దేగల వెంకటేశ్వరరావు, ఇంటూరి అశోక్, ఎరదేశి నరసింహారావు, గుగులోతు వీరు నాయక్, ఎలమద్ది లెనిన్, మంకెనపల్లి నరసింహారావు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారూ... మీరే కరుణించాలి

**హరి హరా..మూడో రోజూ ముడిపడలేదు**

**ఫలించని ప్రయత్నాలు**

**రైతుల్లో నిరాశ, నిస్పృహ**

**తెరుచుకోని తుమ్మలచెరువు షట్టర్**

**ప్రత్యామ్నాయ మార్గాల వైపు అన్వేషణ**



**అశ్వాపురం,ప్రభాతవార్త,సెప్టెంబర్12**

తుమ్మల చెరువు షట్టర్లు లేపటానికి ఆయకట్టు రైతులు అధికారులు చేసిన ప్రయత్నాలు మూడవరోజు కూడా ముడి పడలేదు.చేసిన ప్రయత్నాలన్నీ ఫలించక విఫలమై అడుగు ముందుకు పడలేదు. ఈరోజు ఇరిగేషన్ ఈఈ తెల్లం వెంకటేశ్వర్లు చెరువు వద్దకు విచ్చేసి కార్యక్రమాలను పర్యవేక్షి ంచారు. తుమ్మల చెరువు అలుగుతూము వద్ద చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో ప్రధాన తూము వద్ద షట్టర్లు లేపే ప్రయత్నం చేసినారు. ఈ క్రమంలో చైన్ బ్లాక్లులు వేసి షట్టర్ల దగ్గరకు లంగర్లను వదిలి బయటకు లేపే ప్రయత్నం చేసినా ఆ ప్రయత్నాలు విఫలమైనాయి. ఈరోజు ఉదయం నుంచి మొదలుపెట్టిన ప్రయత్నాలు సాయంత్రం వరకు కొనసాగినా కనీసం ఎటువంటి ఫలితాలు కూడా ఇవ్వకపోగా చేసిన ప్రతి ప్రయత్నం విఫల ప్రయ్నత్న గానే మిగిలిపోయినది రైతులు సాహసించి చెరువులోకి దిగి షట్టర్లకు లంగర్లు వేసినా ఉపయోగం లేకుండా పోయింది. పంట పొలాలకు సాగునీరు అందక రోజురోజుకు ఆలస్యం అవుతున్న పరిస్థితుల్లో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. అలుగు తూము వద్ద నీరు పంట కాలువకు తక్కువ ఎత్తులో అందుబాటులో ఉండటంతో తూము కు ప్రక్కగా గండి కొట్టి నీళ్లను మళ్లించే ప్రయత్నం పై సమాలోచనలు జరుపుతున్నారు. అయితే తుమ్మల చెరువు కింద ప్రధానంగా చదలవాడ ఊరవాయ కుందారం అనే మూడు కాలువలు ఉంటాయి ఈ మూడు కాలువల కింద సుమారు 6000 ఎకరాలు ఆయకట్టు సాగులో ఉంది. అలుగుతూము దగ్గర ఉన్న కాలువలో నీటిని మళ్లించినట్లయితే ఈ నీళ్ల చదలవాడ, ఉరవాయ కాలువలకు ఫలితాలను ఇచ్చినా కుందారం కాలువకు ఈ నీళ్ల వెళ్లాలంటే కష్టంగా మారుతుందని కాలువ కింద ఉన్న ఆయకట్టు రైతులు నీళ్ల అందక ఇబ్బందులు పడాల్సి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కొంచెం కష్టపడితే ఆ కాలువకు కూడా సరిపడా సాగునీరు ఆయకట్టుకు ఇవ్వవచ్చు అని కొంతమంది రైతుల అభిప్రాయం. ఒకవేళ సాగునీళ్ల కోసం గండి పెడితే అకాల వర్షాలు వచ్చి భారీ ఎత్తున ప్రవాహం ఉన్నప్పుడు భూమి కోతకు గురై ప్రవాహం ఉధృతమై పంట పొలాలు నష్టపోయే పరిస్థితి కూడా ఉంది అని కొంతమంది రైతుల అభిప్రాయం. జిల్లా కలెక్టర్ మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం చూపగలరని ఈ విషయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళితే పరిష్కారం చూపవచ్చు అని కొంతమంది రైతుల అభిప్రాయం.ఇట్టి విషయాలను సంబంధిత ఇరిగేషన్ ఈఈ తెల్లం వెంకటేశ్వర్లు కు రైతులు విన్నవించగా చేసే ప్రయత్నాలు అన్నీ చేస్తూనే ఉన్నాం,ఈ ప్రయత్నాలలో రైతులుగా మీరు కూడా భాగస్వాములు అవుతూ కష్టపడుతూనే ఉన్నారు. కానీ నీళ్ల ఎక్కువగా ఉండటంతో ప్రయత్నాలన్నీ విఫలమవుతున్నాయి కారణంగా మీ శ్రేయస్సు కొరకు మీరు ఎలా కావాలంటే రైతులందరూ ఏకగ్రీవంగా తీర్మానించుకొని తుమ్మల చెరువుకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా,రైతుల పంటలు నష్టం కలగకుండా ఏ కార్యక్రమం చేయమంటే దాన్ని చేయటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఇదే సందర్భంలో తూముల షట్టర్లు కూడా లేపటానికి ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్ కు ఈ సమస్య వారి దృష్టికి తీసుకొని వెళ్లి ఆ ప్రయత్నం కూడా చేస్తామని తెలిపారు. కానీ రైతులు తమ పంటను నష్టపోకుండా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏకగ్రీవంగా ప్రత్యామ్నాయ మార్గాలని ఎంచుకోవాలని తెలిపారు. తుమ్మల చెరువు ఆయకట్టు పరిధిలోని మొండికుంట మల్లెలమడుగు రామచంద్రాపురం నెల్లిపాక ఆనందపురం సీతారాంపురం గ్రామాల రైతులు ఆదివారం నాడు సమావేశం ఏర్పరచుకొని ఆరో జు ఈ సమస్య తొలగిపోయి రైతుల పొలాలకు సాగునీరు అందించే క్రమంలో ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించే అవకాశం ఉంది. గండి కొట్టే అవకాశాలని ఎంచుకుంటే 700 సంవత్సరాల క్రితం కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించిన రాజులు నిర్మించిన సుప్రసిద్ధ తాగునీటి వనరైన తుమ్మల చెరువుకు మొదటి గండి గా అభివర్ణించడంలో ఎటువంటి సందేహము లేదు. మూడవరోజు జరిగిన కార్యక్రమాలలో ఇరిగేషన్ డి ఈ రమేష్ అడిషనల్ ఇన్చార్జి ఏఈ సక్రు ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు



## సహకార సంఘాల ద్వారా రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్నాం

**జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**

**సత్తుపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

జిల్లావ్యాప్తంగారైతులకు అవసరమైన ఎరువులను ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘాల ద్వారా పంపిణీ చేస్తున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి పుల్లయ్య తెలిపారు. సత్తుపల్లి మండలంలోని కిష్టారం, తుంబూరు, గంగారం, ప్రాథమికసహకార పరపతి సంఘాలలో రైతులకు విక్రయిస్తున్న యూరియా ప్రక్రియను ఏడిఏ వి శ్రీనివాస్ రెడ్డి, సీఐ తుమ్మలపల్లి శ్రీహరిల ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి పుల్లయ్య శుక్రవారం పరిశీలించారు. అనంతరం యూరియా అమ్మకాలు విషయం గురించి రైతులతో మాట్లాడి నత్రజని ఎరువులు అవసరం మేరకే వ్యవసాయ అధికారుల సిఫార్సుల మేరకు, కొంత మొత్తంలో నానో యూరియా, నానో డీఏపీలను, పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. కిష్టారం బేతుపల్లి గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు చేస్తున్న పంటలనమోదు ప్రక్రియను అధికారులు తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వై శ్రీనివాసరావు, గంగారం, తుంబూరు, కిష్టారం, సీఈఓ లు వీరాస్వామి, వెంకటరత్నం, వినయ్, విస్తరణ అధికారులు డి నరేష్, ఐ సాయి వాసంతి , కెఆశాజ్యోతి, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సురక్ష ఒకేషనల్ కాలేజీ ఫ్రెషర్స్ డే

**చుంచుపల్లి, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:**






స్థానిక శ్రీరామా ఫంక్షన్ హాల్లో సురక్ష ఒకేషనల్ కాలేజీ ఫ్రెషర్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు కొత్తగా జాయిన్ అయినటువంటి విద్యార్థులకి షీ టీమ్ ఎస్సై రమాదేవి షీ టీమ్స్ గురించి అవగాహనా కల్పించి ఎవరైనా రాగ్గింగ్, టీజింగ్కి పాల్పడితే వెంటనే తెలియచేయాలని వారిపైన కఠిన చర్యలు తీస్కుంటామని తెలియచేసారు. ప్రతీ ఒక్కరు తమ లైఫ్ లో ఒక లక్ష్యంగా పెట్టుకొని దాని దిశగా కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ రమేష్, చైర్మన్ రాము, ప్రిన్సిపాల్ రవి కుమార్, కొత్తగూడెం జూనియర్ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమేష్, ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ విజయకుమారి, ఎస్సీ,ఎస్టీ హాస్టళ్ల వార్డెన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు

## సొసైటీ డైరెక్టర్గా గెలుపొందిన కేసులాల్ నాయక్కు సన్మానం

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేంద్రంగా వైటీపీఎస్, బి టి పి ఎస్,కే టి పి ఎస్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కి బుధవారం నిర్వహించిన ఎన్నికల్లో ఎస్టీ విభాగం నుంచి తెలంగాణ ఉద్యమకారుడు నూనావత్ కేషూలాల్ నాయక్ గెలుపొందిన సందర్భంగా గిరిజన నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానం చేశారు. గిరిజన సంఘాల నాయకులు డాక్టర్ శంకర్ నాయక్, టీజీటీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, న్యాయవాది, ఎల్హెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, ఎల్హెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్ ఏజెన్సీ పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు లాల్ సింగ్ నాయక్ మోహన్ నాయక్,అశోక్ నాయక్,ప్రవీణ్ నాయక్,సాయి నాయక్ లు పాల్గొన్నారు

## అమ్మ దయ ఉంటే అంతా శుభమే జరుగుతుంది



**- శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా**

**కర్ర పూజలో పాల్గొన్న కొత్వాల**

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:**

అమ్మదయ ఉంటే అందరికీ మంచే జరుగుతుందని అందరూ అమ్మను భక్తితో పూజించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 22 తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరగనున్న శ్రీ దేవి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలోని బొల్లేరు గూడెం రామాలయం సెంటర్లో భద్రకాళి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాల సన్నాహక కార్యక్రమాలను శుక్రవారం కర్ర పూజ తో ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ అమ్మవారిని నిత్యం కొలవాలని తల్లి కరుణాకటాక్షాలు అందరికీ లభిస్తాయని అన్నారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు కొత్వాల తో పాటు అతిథులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పత్యం సురేష్, సత్తెనపల్లి శ్రీనాథ్, సింగారపు రమేష్, ఇమ్మడి సాయి,

కేశబోయిన కోటేశ్వరరావు, బద్దికిషోర్, కలగట్ల నాగిరెడ్డి,బాడిషా శంకర్రావు, వై వెంకటేశ్వరరావు,పైడిపల్లి మహేష్, వల్లపు యాకయ్య,కాపర్తి వెంకటాచారి,అశ్విన్, సాంబశివరావు,సాగర్,నాగరాజు పాల్గొన్నారు.

## ఆధిపత్య నియంతృత్వ భావ జాలాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు ఏచూరి



**కామేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**

విద్యార్థి దశ నుంచి నియంతృత్వ ఆధిపత్య భావజాలాలకు వ్యతిరేకంగా పోరాడినయోధుడు సిపిఎం అఖిల భారత మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు,జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ అన్నారు.శుక్రవారం కామేపల్లి మండల సిపిఎం కార్యాలయం గుండా భిక్షమా రెడ్డి భవన్లో జరిగిన సిపిఎం అఖిల భారత మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సంద ర్భంగా సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు బాదావత్ శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు,జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ సమకాలీన రాజకీయాల్లో మార్క్సిస్టు మేధావిగా ప్రపంచ గుర్తింపు పొందిన నేత ఏచూరి అన్నారు.అట్టడుగు శ్రామిక వర్గాల ప్రతినిధిగా ప్రజా పోరాటాల్లో పార్ల మెంట్లోను బలమైన గొంతు వినిపించిన నేత ఏచూరి అన్నారు.భారతదేశం బహు ళ సవాళ్లు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ఏచూరి లాంటి దార్శనికుడు నేటి రాజకీయాల్లో అవసరం ఏదైనా ఉందని అన్నారు,భారత రాజ్యాంగం ప్రకారం స్వతంత్ర వ్యవస్థలుగా పని చేయాల్సిన ఎన్నికల కమిషన్ అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగి ఓట్లు తొలగించడం అక్రమ ఓట్లు చేర్పించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అభ్యాసం పాలు చేస్తున్నారని ఇది ప్రజా స్వామ్య వ్యవస్థ మనగడకు ప్రమాదం అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిళ్లకు లొంగి విదేశాల నుంచి సుంకం లేకుండా పత్తి దిగుమతి చేసుకోవడం వలన మన దేశ రైతులు ఆత్మహత్యల బారిన పడే అవకాశం ఉందని పత్తిపై సుంకం పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటమే ఏచూరి కి ఘన నివాళి అని ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు చింత నిప్పు చలపతిరావు, సిపిఎం మండల నాయకులు రాయల సత్యనారాయణ, సకినాల శ్రీనివాసరావు, అంజయ్య, వీరభద్రం,రామకృష్ణ, బావు సింగ్,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకిట్యాతండాలో ప్రత్యేక వైద్య శిబిరం



**కారేపల్లి టింబర్ 12 ప్రభాతవార్త**

సింగరేణి మండలం వెంకిట్యాతండాలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బీక్యాతండా ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి బి. హిమబిందు ఆధ్వర్యంలో తండావాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి హిమబిందు మాట్లాడుతూ షుగర్, బిపి,టీబి వ్యాధిగ్రస్తులు ప్రతి నెల నెల వైద్య పరీక్షలు జరిపించుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలన్నారు. వ్యాధిగ్రస్తులు, మద్యపానం, ధూమపానం, పాన్, గుట్కాలు నమ్మడం వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలకు అనారోగ్యాలు దరి చేరవన్నారు. దోమ కాటుకు, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గర్భిణీలకు, గ్రామస్తులకు పలు రకాల వ్యాయామలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సూర్యం, ఏఎన్ఎం విజయలక్ష్మి, అనిత, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతులు ఆందోళన





**నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద శుక్రవారం యూరియా కోసం రైతులు ఆందోళన చేపట్టారు. యూరియా పంపిణీలో వ్యవసాయ అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్ల రైతులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో పోలీసుల పహారా మధ్య వ్యవసాయ అధికారులు, సొసైటీ సిబ్బంది యూరియా పంపిణీ చేపట్టారు. గత మూడు రోజుల క్రితం రైతులకు కూపన్లు జారీ చేశారు. కాగా మొత్తం 300 మంది రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఒక్కో రైతుకు కట్ట చొప్పున అందించారు. కాగా అధికారులు కూపన్లు జారీ చేసే సమయంలో సీరియల్ నెంబర్లు డబుల్ గా వేయటంతో వివాదం నెలకొంది. నెంబర్ పిలిచిన సయమంలో ఇరువురు రైతులు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వివాదం తారా స్థాయిలో చేరింది. గంటల తరబడి క్యూలో నిలుచుంటే ఒక్క కూపన్ ఇచ్చారు. ఇప్పుడు అది కూడ ఇవ్వకుండా డబుల్ నెంబర్లు వచ్చాయని అధికారులు చెప్పడంలో ఆంతర్య ఏమిటంటే రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు, పోలీసులు అడ్డుకోవడం పట్ల రైతులు అగ్రహాం వ్యక్తం చేశారు. ఓ రైతు సొసైటీ ప్రధాన ద్వారం వద్ద నేల పై పడుకుని నిరసన తెలిపారు. పోలీసులు సదరు రైతును హెచ్చరించారు. అయినప్పటికీ రైతులు నిరసన కార్యక్రమం ను చేపట్టారు. అధికారులు జోక్యం చేసుకుని రైతుకు యూరియా కట్టను అందించేందుకు అంగీకరించటంతో నిరసన విరమించారు.

## టేకుల తండా పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



**కామేపల్లి,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం టేకుల తండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఈజీఎస్ ఏపీవో అద్దంకి శ్రీరాణి శుక్రవారం బ్యాగులను పంపిణీ చేశారు.శ్రీ రాణి వారి తల్లిదండ్రులు అద్దంకి రామారావు అనసూయ జ్ఞాపకార్థం 38 మంది విద్యార్థులకు సుమారు రూ.8000 విలువ కలిగిన బ్యాగులను ఎంపీడీవో జి.రవీందర్,ఏసీ ఎంఒ ఎల్.రాములు చేతుల మీదుగా పంపిణీ చేశారు.అదే విధంగా ఎంపీడీవో రవీందర్ విద్యార్థులకు కావలసిన ఇతర అవసరాల నిమిత్తం రూ.5000 విరాళ మును ప్రకటించారు.వారి దాతృత్యానికి కృతజ్ఞతగా పాఠశాల సిబ్బంది ఏపివో శ్రీరాణి ని శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.అనంతరం శ్రీ రాణి విద్యార్థులకు పాయసంను మధ్యా హ్న భోజనంగా అందించారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ.వీరన్న,ఉపాధ్యాయులు ఎం.రాజా నా యక్,సపావట్ కిషన్,కామేపల్లి మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ తన్నీరు నరేందర్,ఎస్ సి ఆర్ పి బి.బాల,పంచా యితీ కార్యదర్శులు నాగేంద్ర,విజయ్,వి ద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొ న్నారు.

## ముచ్చర్ల వసతి గృహంలో మెగా వైద్య శిబిరం

**కామేపల్లి,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ షెడ్యూల్ కులంల బాలుర వసతి గృహం లో శుక్రవారం మెగా వైద్య శిబిరం నిర్వ హించారు.డాక్టర్ జి.సౌజన్య,సిబ్బందికె.మీనా,ఏ.అరుణ,ఆశా కార్యకర్త జానకి, హెచ్ఐవి పై అవగాహన లింక్ వర్కర్ రమాదేవి వారి బృందం కూడా వసతి గృహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్యం ను అడిగి తెలుసుకు న్నారు.అనంతరం డాక్టర్ సౌజన్య మాట్లా డుతూ విద్యార్థులకు పరిశుభ్రత ప్రాధాన్య తను వివరించారు.వసతి గృహ పరిసరా లను పరిశీలించారు.వంటగదిని కూడా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.వైద్య సిబ్బంది వసతి గృహానికి కావలసిన మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి జంగం వేణు,సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగ కుల పెద్దగా పొట్టేపంగు వీరయ్య



**హుజూర్ నగర్ రూరల్ ,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

హుజూర్ నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో గ్రామ మాదిగ కుల పెద్దలు సమావేశం శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ మాదిగ కుల పెద్దగా పొట్టేపంగు వీరయ్య మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ తన ఎన్నికలకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో మాదిగల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు.అనంతరం వీరయ్య ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## నియోజకవర్గ స్థాయి ఎస్ జి ఎఫ్ పాఠశాల క్రీడలు




**హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**

హుజూర్ నగర్ నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ పాఠశాలల ఎస్ జి ఎఫ్ క్రీడలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడలను ఎంపీడీవో లావణ్య, సీఐ.జి చరమందరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, నోడల్ ఆఫీసర్ బీరెల్లి శ్రీనివాస రెడ్డి ఎంఈఓ సైదా నాయక్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా నియోజక వర్గ స్థాయి ఏడు మండలాల ప్రభు త్వ పాఠశాల విద్యార్థులకు అండర్ 14, 17 బాలుర ఖోఖో, కబడ్డీ పోటీ లను నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక నిర్వహిం చారు. ఈ పోటీల్లో భాగంగా ఖో ఖో అండర్ 14 బాలుర విభాగం లో హుజూర్ నగర్ ప్రభుత్వ పాఠ శాల మొదటి స్థానం, మఠంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా ర్థులు ద్వితీయ స్థానం సాధిం చారు. అలాగే అండర్ 17 బాలు ర ఖో ఖో పోటీలో నేరేడుచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం, గరిడేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండో స్థానం సాధించారు. అండర్ 14 బాలుర కబడ్డీ పోటీల్లో మేళ్ల చెరువు బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల మొదటి స్థానం, చింత ల పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం పొందారు. అలాగే అండర్ 17 బాలుర కబడ్డీ పోటీలో నేరేడు చర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లు మొదటి స్థానం పొందగా, మఠంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. ఈ పోటీలో గెలుపొందిన జట్లు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వా హకులు తెలిపారు. ఈ క్రీడా పో టీల్లో పాల్గొని విద్యార్థులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు మాజీ మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్ భోజన వసతి కల్పించగా, విజేత లకు బహు మతులను బక్కమంతుల గూ డెం కు చెందిన ఇరిగేల నరేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్ర మంలో వ్యాయామ ఉపాధ్యా యులు జనార్దన్ రెడ్డి, దేవి శెట్టి రవి, వల్లపుదాసు మైసయ్య గౌడ్, ఇతర వ్యాయామ ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ముఖద్వారం నిర్మాణానికి విరాళం

**హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 12,ప్రభాత వా**



వేపలసింగారం గ్రామం లో నిర్మిస్తున్న శ్రీ మద్విరాట్ పోతులూరి గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ముఖద్వారం నిర్మాణానికి లక్ష యాభై వేల విరాళం అందించారు. దేవాలయ కమిటీ వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన కుందూరు గుర్వారెడ్డి , రాములమ్మ జ్ఞాపకార్థం వారి పెద్ద కుమారుడు కోటిరెడ్డి ,ఆదిలక్ష్మి దంపతులు, వారి చిన్న కుమారుడు సుదర్శన్ రెడ్డి ,మనోజ్ఞలు దేవాలయ నిర్మాణ కమిటీ వారికి లక్షా యాభై వేలు రూపాయలు అందజేసినట్లు తెలిపారు.అనంతరం దేవాలయ కమిటీ వారు వారిని శాలువలతో ఘనంగా సన్మానించారు. దేవాలయ నిర్మాణానికి సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.